APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | బుధవారం | 24 డిసెంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 107 | పేజీలు : 12 | వెల : 5/-



## అక్రమ వలసదారులకు ట్రంప్ గాలం

2 లో..




## అక్రిడేషన్ కమిటీల్లో యూనియన్లకు ప్రాతినిధ్యం

2 లో..



## దమ్మంటే సహకార ఎన్నికలు పెట్టండి

- నామినేటెడ్ పద్ధతిలో భర్తీకి సర్కార్ యత్నం
- ఓటు వేసే సమయమొస్తే రైతులు కర్రుకాల్చి వాతలకు సిద్ధం
- నల్లగొండలో సర్పంచ్‌లతో సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

**నల్లగొండ- నీలగిరివార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన '420' హామీలను అమలు చేయలేక, ప్రజలకు ముఖం చూపించలేక సహకార ఎన్నికల నిర్వహణ నుంచి తప్పించుకుంటోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ సర్కారు నామినేటెడ్ పద్ధతిలో 'సహకార' పదవులు నింపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు ఓటేసే అవకాశం ఇస్తే కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని అన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలను కూడా ప్రభుత్వం భయంతోనే వాయిదా వేస్తోందని విమర్శించారు. నల్లగొండ జిల్లాలో సర్పంచులు, వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కార్యకర్తలకు దిశా

మిగతా 2వ పేజీలో..

# కాంగ్రెస్‌ది పక్కా మాఫియా పాలన

- చెక్‌డ్యామ్‌లను కూల్చేస్తున్న ఇసుక మాఫియా
- ప్రభుత్వ కనుసన్నల్లోనే ఈ వ్యవహారం
- మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణలో నడుస్తోంది ప్రజా పాలన కాదు.. పక్కా మాఫియా పాలన అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. నాడు ఎన్నికల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు మీద బాంబులు వేశారని.. నేడు ఇసుక మాఫియా కోసం ఏకంగా చెక్ డ్యామ్‌ల మీద జెలటిన్ స్టిక్స్‌తో బాంబులు వేస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వాటర్ మ్యాన్ రాజేంద్ర సింగ్ ఇది మానవ నిర్మిత విధ్వంసం అని మొత్తుకుంటున్నా, ఈ 'చిట్టి నాయుడి' ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని అన్నారు. డ్రిల్లింగ్ మెషీన్లతో హోల్స్ చేసి, జెలటిన్ స్టిక్స్ పెట్టి పేల్చారని ఆయన సాక్ష్యాలతో సహా నిరూపించారని అన్నారు. ఇసుకను దోచుకోవడానికి అడ్డుగా ఉన్నాయని, కోట్ల రూపాయల ప్రజా ధనంతో కట్టిన చెక్ డ్యామ్‌లను డైనమైట్లు పెట్టి పేల్చేస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇది ప్రభుత్వమా లేక గ్యాంగ్ స్టర్ల అడ్డాయా అని నిలదీశారు. భూగర్భ జలాలు పెరగాలని మేం చెక్ డ్యామ్‌లు కడితే.. వాటిని కూల్చివేసి రైతుల పొలాలను ఎడారిగా మారుస్తున్నారని మండిపడ్డారు. మీ ఇసుక కాంట్రాక్టర్ల లాభాల కోసం తెలంగాణ రైతాంగం బలికావాలా అని ప్రశ్నించారు. ప్రకృతి వైపరీత్యం వల్ల కూలిపోయాయని కట్టుకథలు అల్లిన కాంగ్రెస్ మంత్రులకు రాజేంద్ర సింగ్ రిపోర్ట్ చెంపపెట్టు అని కేటీఆర్

మిగతా 2వ పేజీలో..

# కెసిఆర్ రాకతో సర్కార్‌లో వణుకు

- అర్ధరాత్రి వరకు మీటింగ్‌లు..సమీక్షలు
- సిఎం రేవంత్‌కు సచివాలయ వాస్తు భయం
- అందుకే సచివాలయానికి రావడం లేదు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు



**హైదరాబాద్- నీలగిరివార్త :**
కేసీఆర్ మీడియా ముందుకు వచ్చిన తర్వాత రేవంత్ సర్కార్ డిఫెన్స్‌లో పడిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. తాను 25 ఏళ్ళుగా రాజకీయాల్లో ఉన్నానని, రాత్రి 9.30 గంటలకు ముఖ్యమంత్రి చిట్‌చాట్ పెట్టడం చూడలేదని చెప్పారు. మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన.. అందాల పోటీలు, ఫుట్‌బాల్ షోకులు, గ్లోబల్ సమ్మిట్‌లు అన్నం పెడతాయా..? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌కు వాస్తు భయం పట్టుకుందని, అందుకే సచివాలయానికి పోవటం లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాలుగు వేల మంది సర్పంచ్‌లుగా గెలిచారని, బీఆర్ఎస్ దెబ్బకు డీసీసీబీలకు ఎన్నికలు పెట్టడం లేదని, కాంగ్రెస్ కార్యకర్తలను నామినేట్ చేయాలని చూస్తున్నారని హరీశ్ రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి పోలీసులు లేకుండా ఓయూకు వస్తానని చెప్పారని, కానీ పోలీస్ పహారా మధ్య వచ్చారని అన్నారు. ఇరిగేషన్‌పై

మిగతా 2వ పేజీలో..



## 10వేలు ఫైన్

- న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు
- మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే పదివేల జరిమానా
- అధికారులతో సమీక్షించిన కమిషనర్ సజ్జనార్

2 లో..




## రవాణా శాఖ అధికారికి రూ.12కోట్లకు పైగా ఆస్తులు!

- ఏసీబీ తనిఖీల్లో బట్టబయలు
- మహబూబ్‌నగర్ డిప్యూటి కమిషనర్ కిషన్ నాయక్ అరెస్ట్
- వివిధ ప్రాంతాల్లో విలువైన ఆస్తులు గుర్తింపు
- విలువైన డాక్యుమెంట్స్, పత్రాలు స్వాధీనం

2 లో..

## కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీలో విషాదం

- సర్పంచ్ కారు కిందపడి బాలిక మృతి
- ఆస్పత్రి వద్ద బంధువుల ఆందోళన
- వికారాబాద్ జిల్లా రాకంచర్లలో ఘటన

వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ సర్పంచ్ విజయోత్సవ ర్యాలీలో విషాదం నెలకొంది. పోడూరు మండలం రాకంచర్ల గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ కమ్లీబాయ్ నిర్వహించిన ర్యాలీలో ఏడేళ్ల చిన్నారిపై నుంచి కారు వెళ్లింది.



2 లో..

## సిఎం సహా మంత్రులకు జీరో నాలెడ్జ్

- కృష్ణా నదీ జలాలపై అవగాహనా రాహిత్యం
- ఉత్తమ్ కుమార్ రెడ్డికి అసలు విషయమే తెలియదు
- నల్లగొండ పర్యటనలో కెటిఆర్ విమర్శలు

2 లో..

కృష్ణా నదీ జలాల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల అజ్ఞానంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



# ఉద్యోగుల లెక్క తీయండి

- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- తెలంగాణ విజన్ తెలంగాణ రైజింగ్
- క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు
- ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట ఉద్యోగుల వివరాలు ఇవ్వండి
- అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు తరలించండి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయింది. ఈ రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం. కొన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ లాంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయన్నారు. అందుకే ముఖ్యమైన విభాగాలకు ఒకపాలసీని తీసుకున్నాం. రాష్ట్రానికి ఒక పాలసీ ఉండాలని తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశామన్నారు. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం.



స్పష్టమైన విధి విధానాలతో మేము ముందుకు వెళ్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్షా

మిగతా 2వ పేజీలో..

## మాజీ ప్రధాని పీవీకి ముఖ్యమంత్రి నివాళి

2 లో..

## ఫర్నీచర్ షాపులో అగ్నిప్రమాదం

- వెల్డింగ్ చేస్తుండగా చెలరేగిన మంటలు
- ఉప్పల్‌లో కాలిబూడిదైన కర్మాగారం



**హైదరాబాద్- నీలగిరివార్త:**
ఉప్పల్‌లో మంగళవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. లిబ్రా ఫర్నిచర్ అండ్ సోఫా వర్క్‌షాప్‌లో అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. వెల్డింగ్ పనులు జరుగుతున్న సమయంలో ఏర్పడిన స్పార్క్ ఫోమ్‌ను తాకడంతో ఒక్కసారిగా మంటలు వచ్చాయి. వర్క్‌షాప్‌లో ఫర్నిచర్ తయారీకి సంబంధించిన పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో వెలువడిన స్పార్క్ ఫోమ్ కలపను తాకడంతో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఫర్నిచర్ వర్క్‌షాప్‌లో అధికంగా

మిగతా 2వ పేజీలో..

## కర్నాటకలో పరువు హత్య

- కూతరును చంపిన తండ్రి
- దళిత యువకుడిని ప్రేమించిందని ఆగ్రహం

2 లో..

## గ్రామాలకు ఇక ఈవీ బస్సులు

### ఆర్టీసి అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి - నీలగిరివార్త :**
గ్రామాలకు వెళ్లే పల్లెవెలుగు బస్సులు కూడా ఎసితో కూడా ఇవి బస్సులను సిద్ధం చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఏపీఎస్ ఆర్టీసీలో ఇకపై కొత్తగా ప్రవేశపెట్టే ఎలక్ట్రిక్ బస్సులు 'ప్లలెవెలుగు'కు చెందినవైనా తప్పనిసరిగా ఏసీవే ఉండాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వచ్చే ఆర్థిక

మిగతా 2వ పేజీలో..



## రైతులను జైలుకు పంపిస్తారా?

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవేదన
- ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చండి
- ప్రభుత్వానికి కవితక్క డిమాండ్
- 4న ట్రిపుల్‌ఆర్ రైతులతో మీటింగ్

**యాదాద్రిభువనగిరి - నీలగిరివార్త :**
జనవరి 4న ఎనమిది జిల్లాల్లోని ట్రిపుల్ ఆర్ రైతులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. ట్రిపుల్ ఆర్ రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్నారు. బీబీ నగర్ లోని ఎయిమ్స్ ను ఆమె సందర్శించారు. అనతంరం కవిత మాట్లాడుతూ.. రైతులను జైలుకు పంపించడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఆ ప్రభుత్వంలో నేను ఉన్నాను. నాకు తెలియదు కావున నేను రాయగిరి రైతులను క్షమాపణలు కోరుతున్నాను. రాయగిరి రైతులు ఇప్పటికే చాలా సార్లు భూములు ఇచ్చి ఉన్నారు. కావున



అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతా.. కేంద్రమంత్రి గడ్కరీని కలుద్దాం అని అన్నారు. పెద్దల భూములు కాపాడేందుకు చిన్న సన్నకారు రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరారు. మరో వైపు ఎయిమ్స్‌లో ఎమర్జెన్సీ మెడిసిన్ దొరికే పరిస్థితి లేదన్నారు. భవన

మిగతా 2వ పేజీలో..

## కెసిఆర్ ధోరణి మార్చుకో

- తోలు వలుస్తామంటే ఎవ్వరూ భయపడరు
- అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారు
- ఘాటుగా స్పందించిన డిప్యూటి సిఎం భట్టి

**ఖమ్మం- నీలగిరివార్త:**
తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. శాసనసభకు వచ్చే ధైర్యం లేని వారు, బయట ఉండి అడ్డగోలుగా మాట్లాడటం తగదని ఆయన హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వంపై భారత రాష్ట్ర సమితి నేతలు విషం కక్కుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం



జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయట్లేదని వివరించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ఏడా రూ.12,500 కోట్లు విద్యుత్‌శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని

మిగతా 2వ పేజీలో..

# పివి సేవలు చిరస్మరణీయం

**నివాళి అర్పించిన కెటిఆర్**



**హైదరాబాద్- నీలగిరివార్త :** నవ భారత నిర్మాత, తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహా రావు భారతదేశానికి గర్వకారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. భారత ప్రధానిగా, ఆర్థికవేత్తగా, రాజనీతిజ్ఞుడిగా, సంస్కరణశీలిగా, బహుభాషా కోవిదుడిగా భారతరత్న పీవీ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. పీవీ నరసింహా రావు వర్ధంతి సందర్భంగా ఆయన నివాళులర్పించారు. ఆధునిక భారత నిర్మాణానికి బాటలు వేస్తూ.. పీవీ నరసింహా రావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు చరిత్రాత్మకమని కేటీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత.. పీవీ నరసింహా రావును బీఆర్ఎస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని గుర్తుచేశారు. పీవీ నరసింహా రావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిందని.. నెక్లెస్ రోడ్‌కి, వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టింది.. వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. పీవీ నరసింహా రావుకి భారతరత్న ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం పంపిందన్నారు. పీవీ కూతురిని ఎమ్మెల్సీగా గౌరవించిందన్నారు.

# అక్రమవలసదారులకు ట్రంప్ గాలం

- స్వచ్ఛందంగా అమెరికా వీడే వారికి 3వేల డాలర్ల తోఫా
- విమాన ప్రయాణం కూడా ఉచితమే

**వాషింగ్టన్ :** అక్రమ వలసదారులను దేశం నుంచి పంపించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్న ట్రంప్ యంత్రాంగం.. వారికి గతంలో ప్రకటించిన ఓ ఆఫర్‌ను భారీగా పెంచింది. అమెరికా వీడేందుకు అంగీకరించిన వారికి ఇస్తామన్న స్టైఫండ్‌ను మూడు వేల డాలర్లకు పెంచినట్లు పేర్కొంది. స్వదేశానికి వెళ్లిపోయేందుకు ఉచితంగా విమాన ప్రయాణ సదుపాయానికి ఇది అదనమని తెలిపింది. ఈ హాలీడే ఆఫర్ ఈ ఏడాది చివరి వరకు మాత్రమేనని సోషల్ మీడియాలో ఓ ప్రకటన చేసింది.

# రవాణా శాఖ అధికారికి రూ.12కోట్లకు పైగా ఆస్తులు!

**మహబూబ్‌నగర్ డిప్యూటి కమిషనర్ కిషన్ నాయక్ అరెస్ట్**

**హైదరాబాద్- నీలగిరివార్త :** రవాణాశాఖ మహబూబ్‌నగర్ డిప్యూటీ కమిషనర్ కిషన్ నాయక్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఉదయం 5గంటల నుంచి సోదాలు నిర్వహించిన అధికారులు రూ.12 కోట్లకు పైగా విలువైన ఆస్తులకు సంబంధించిన ధ్రువపత్రాలు, డాక్యుమెంట్స్, బంగారం స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. హైదరాబాద్, నిజామాబాద్, కామారెడ్డి ప్రాంతాల్లో అక్రమ ఆస్తులను గుర్తించామన్నారు. హైదరాబాద్‌లో ఆరు చోట్ల, నిజామాబాద్‌లో మూడు చోట్ల, నారాయణఖేడ్‌లో 3 చోట్ల సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. నారాయణఖేడ్‌లో 30 ఎకరాలు, నిజామాబాద్‌లో 10 ఎకరాల భూమికి సంబంధించి అక్రమ ఆస్తులను గుర్తించినట్లు వెల్లడించారు. పాట్ మార్కెట్ లోని అజిత్ గోల్డ్ దుకాణంలో కిషన్ నాయక్ పేరిట ఉన్న బంగారాన్ని తీసుకువచ్చి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఒక కిలో బంగారంతో పాటు, నిజామాబాద్‌లో లహరి అంతర్జాతీయ హోటల్, అపార్ట్‌మెంట్లకు సంబంధించిన పత్రాలను గుర్తించారు. డాక్యుమెంట్ విలువ ప్రకారం రూ.12 కోట్ల పైగా అక్రమ ఆస్తులు గుర్తించామని, బహిరంగ మార్కెట్లో వాటి విలువ రెండింతలు ఉండవచ్చని ప్రాథమికంగా అంచనాకు వచ్చామన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని అతని బంధువు విజయ్ ఇంట్లో పలు డాక్యుమెంట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. కిషన్ నాయక్ కస్టడీలోకి తీసుకొని మరిన్ని వివరాలు తెలుసుకుంటామని ఏసీబీ అధికారులు చెబుతున్నారు.

# అక్రిడేషన్ కమిటీల్లో యూనియన్లకు ప్రాతినిధ్యం

**హైదరాబాద్- నీలగిరివార్త :** రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడేషన్ ల జారీ కోసం నూతన మార్గదర్శకాలతో జివో జారీ చేసింది. రాష్ట్ర స్థాయి కమిటీలో యూనియన్ల ఎంపిక కొరకు మంగళవారం పత్రిక నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. ఆ నోటిఫికేషన్ ప్రకారం అర్హులైన జర్నలిస్టు యూనియన్లు ఈ నెల 29వ తేదీ లోపు సమాచార శాఖ కమిషనర్‌కు తమ ప్రతిపాదనలను అవసరమైన ధ్రువపత్రాలతో పాటు సమర్పించాల్సిందిగా సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కర్నాటకలో పరువు హత్య

**కూతరును చంపిన తండ్రి**

**బెంగళూరు :** కర్ణాటక హుబ్బళ్లిలో విషాద సంఘటన చోటు చేసుకుంది. తమ పరువు తీసిందన్న కోపంతో కూతురు గర్భవతి అని చూడకుండా ఆమెపై దాడి చేయడంతో చికిత్స పొందుతూ కన్నుమూసింది. వీరాపుర గ్రామానికి చెందిన మాన్య పాటిల్ (19), వివేకానంద ఇద్దరూ డిగ్రీ చదువుతున్న సమయంలో ప్రేమించుకున్నారు. వివేకానంద అదే గ్రామానికి చెందిన దళిత యువకుడు. దాంతో తండ్రి గౌడ పాటిల్ వారి పెళ్లికి నిరాకరించాడు. అంతేకాదు ఆ సామాజిక వర్గానికి చెందిన యువకుడిని ప్రేమిస్తే మన పరువు పోతుందని.. అందరూ చావాల్సిందే అని బెదిరించాడు. కానీ, మాన్య మాత్రం తన ప్రియుడిని జూన్ 19న ఒక ఆలయంలో పెళ్లి చేసుకుంది. అనంతరం ఇద్దరూ పోలీసులను ఆశ్రయించారు. మాన్య తల్లిదండ్రులను పిలిచి రాజీ కుదిర్చారు పోలీసులు. ప్రస్తుతం మాన్య ఆరు నెలల గర్భవతి. హాస్పిటల్‌లో చూపించుకునేందుకు దంపతులు తిరిగి గ్రామానికి వచ్చారు. తన పరువు తీసి అత్తామామ వద్ద ఉన్న విషయం తెలుసుకున్న మాన్య తండ్రి కోపంతో రగిలిపోయాడు. తన బంధువులు వీరన గౌడ మహదేవ గౌడ పాటిల్, అరుణ్ గౌడ పాటిల్‌తో వెళ్లి మాన్య అత్తమామ, భర్తపై పైపులు, రాడ్లతో దాడి చేశారు. వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించగా.. చికిత్సపొందుతూ కన్నుమూసింది. భర్త, అత్తమామలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం నిందితులు అరెస్ట్ చేశారు.

# కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీలో విషాదం

**సర్పంచ్ కారు కిందపడి బాలిక మృతి**

**వికారాబాద్- నీలగిరివార్త:** వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ సర్పంచ్ విజయోత్సవ ర్యాలీలో విషాదం నెలకొంది. పోడూరు మండలం రాకంచర్ల గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ కమ్లిబాయ్ నిర్వహించిన ర్యాలీలో ఏడేళ్ల చిన్నారిపై నుంచి కారు వెళ్లింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలిక దుర్మరణం చెందింది. సర్పంచ్‌ల ప్రమాణస్వీకరం సోమవారం పూర్తికావడంతో రాకంచర్ల గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ కమ్లిబాయ్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఆ ర్యాలీని చూస్తున్న సమయంలోనే ఏడేళ్ల చిన్నారి కుర్వా సౌజన్యపై నుంచి సర్పంచ్ కారు వెళ్లింది. కారు చక్రాల కింద నలిగి తీవ్ర గాయాలు కావడంతో బాలికను హుటాహుటిన పరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కానీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది.

# సిఎం సహా మంత్రులకు జీరో నాలెడ్జ్

- కృష్ణా నదీ జలాలపై అవగాహనా రాహిత్యం
- ఉత్తమ్‌కుమార్‌కి అసలు విషయమే తెలియదు
- నల్లగొండ పర్యటనలో కెటిఆర్ విమర్శలు




**నల్లగొండ- నీలగిరివార్త:** కృష్ణా నదీ జలాల విష యంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల అజ్ఞానంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నల్లగొండ జిల్లా వేదికగా సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి నదీ జలాల అంశంపై ఎలాంటి అవగాహన లేదని విమర్శించారు. నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రులపై కేటీఆర్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి నీళ్లపై కనీస అవగాహన లేదని విమర్శించారు. ఇటీవల జరిగిన ఒక మీడియా సమావేశంలో నీళ్ల గురించి అడిగిన ప్రశ్నలకు 'నేను ప్రిపేరయ్యి రాలేదు, రేపు వచ్చి సమాధానం చెప్తా' అని తప్పించుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు. మరో మంత్రి గురించి చెబుతూ 'వాటర్‌లో నీళ్లు' అని మాట్లాడే అజ్ఞాని అంటూ ఎద్దేవా చేశారు. ప్రజల కష్టాలు, సాగునీటి అవసరాలు తెలియని వాళ్లు అడ్డదారిలో అధికారంలోకి వచ్చి హూంకరిస్తున్నారని, అబద్దాలు చెప్పి గందరగోళం సృష్టించడం తప్ప వారికి ప్రజలపట్ల చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల కోసం కేసీఆర్ గర్జిస్తుంటే, దానికి సమాధానం చెప్పే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వంటి కీలక ప్రాజెక్టులను ఈ ప్రభుత్వం అశ్రద్ధ చేస్తోందని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి గత ప్రభుత్వం 90 శాతం పనులు పూర్తి చేస్తే.. మిగిలిన 10 శాతం పనులను కూడా పూర్తిచేయలేక ఈ రెండేళ్లుగా కాలయాపన చేస్తున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. డీపీఆర్ (ఆఖఖీ) పంపడంలో విఫల మవడమే కాకుండా, ప్రాజెక్టుల పరిధిని కుదిస్తూ తెలంగాణ ప్రయోజనాలకు గండికొడుతున్నారని విమర్శించారు. నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల రైతాంగానికి కృష్ణా జలాల్లో న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని స్పష్టంచేశారు. సాగునీటి అంశంపై కేసీఆర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రభుత్వం తడబడుతోందని, ప్రజల దృష్టిని మళ్లించడానికి బెదిరింపులకు దిగుతోందని కేటీఆర్ ఆరోపించారు. ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ భయపడదని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

# దమ్ముంటే సహకార ఎన్నికలు పెట్టండి

మొదటిపేజీ తరువాయి..

నిర్దేశం చేస్తూ.. అర్జునుడు చిలుక కన్నును లక్ష్యంగా చేసుకున్నట్టు.. మన దృష్టి కూడా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలుపైనే ఉండాలని కేటీఆర్ సూచించారు. ఎన్ని కేసులు పెట్టినా, జైలుకు పంపినా భయపడేది లేదని, నల్లగొండ, మహబూబ్‌నగర్ రైతాంగానికి న్యాయం జరిగే వరకు మన పోరాటం ఆగవద్దని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా మంత్రులకు సాగునీటిపై కనీస అవగాహన లేదని, అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పే సత్తా ప్రభుత్వానికి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. నల్లగొండ జిల్లాలో జరిగిన సర్పంచులు, వార్డ్ మెంబర్‌ల అభినందన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం 90 శాతం పూర్తిచేస్తే.. మిగిలిన 10 శాతం పనులను కూడా ఈ ప్రభుత్వం పూర్తిచేయలేదని విమర్శించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే కేసీఆర్ గర్జిస్తున్నారని, ఆయన గర్జనకు సమాధానం చెప్పలేక, ప్రజల దృష్టిని మళ్లించడానికి కేసుల పేరుతో నిరాధారమైన లీకులు ఇస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

# కెసిఆర్ రాకతో సర్కార్‌లో వణుకు

మొదటిపేజీ తరువాయి..

పీపీటీని స్వాగతిస్తున్నా మని, పీపీటీపై అసెంబ్లీలో తమకూ సరిపడా అవకాశం ఇవ్వాలని కోరారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కడం, మైక్ కట్ చేయడం లాంటివి చేయవద్దని అన్నారు. ఎవరి వాదన నిజమో ప్రజలు తేలుస్తారని చెప్పారు. సీపీఐ, ఎంఐఎం, బీజేపీ కంటే తక్కువ సమయం బీఆర్ఎస్‌కు ఇస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు ప్రభుత్వం భయపడుతుందని, అవకాశం ఇస్తే అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కార్ బట్టలు విప్పుతామని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం దాచిపెట్టిన అన్ని జీవోలను నాలుగు వారాలలోపు బహిర్గతం చేయాలని, పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు సోకాల్డ్ ప్రజా ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని హరీశ్ రావు అన్నారు. రేవంత్‌రెడ్డి తనది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడం కాదని, చీకటి జీవోల మాటున దొంగచాటుగా ఏం చేస్తున్నాడో బహిర్గతం చెయాలని ఆయన ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ప్రజాపాలన అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ జీవోలు దాస్తూ డ్రామాలు చేస్తున్నదని హరీశ్‌రావు విమర్శించారు. ఆర్టీఐ సమాధానం ఆధారంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ హైకోర్టులో వేసిన పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ తో ఆ డ్రామాలు బయటపడబోతున్నాయని అన్నారు. 2023 డిసెంబర్ 7 నుంచి 2025 జనవరి 1 వరకు అంటే మొత్తం 13 నెలల్లో ప్రభుత్వం 19,064 జీవోలు జారీ చేసిందని, వాటిలో కేవలం 3,290 జీవోలు మాత్రమే పబ్లిక్ డొమైన్‌లో ఉంచడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఒక్క ఏడాదిలో 15,774 జీవోలు అంటే 82 శాతం జీవోలను దాచిపెట్టి ప్రభుత్వం ఏం చేస్తున్నట్లని హరీశ్‌రావు నిలదీశారు. 'రేవంత్ రెడ్డీ ఇదేనా మీరు చెప్పుకుంటున్న ప్రజా ప్రభుత్వం అని ప్రశ్నించారు.

# ఫర్నీచర్ షాపులో అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

ఉండే ఫోమ్, ప్లైవుడ్, కెమికల్ కోటింగ్ పదార్థాలతో మంటలు మరింత వేగంగా వ్యాపించాయి. ఈ అగ్ని ప్రమాద తీవ్రతతో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్లలో నివసించే ప్రజలు ప్రాణ భయంతో భయటకు పరుగులు తీశారు. పొగ ఎక్కువగా వ్యాపించడంతో శ్వాస తీసుకోవడంలో స్థానికులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. కొందరు పిల్లలు, వృద్ధులు భయంతో అరుస్తూ బయటకు రావడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సమాచారం అందగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, హైడ్రా బృందాలు సంఘటనా స్థలానికి చేరు కున్నాయి. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. మంటలు ఇతర భవనాలకు వ్యాపించకుండా నియంత్రించారు. కొంతసేపటి తర్వాత మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో లిమ్రా ఫర్నిచర్ అండ్ సోఫా వర్క్‌షాప్‌కు భారీగా నష్టం జరిగింది. అయితే, నష్టం విలువ ఎంత అన్నది అధికారికంగా ఇంకా వెల్లడించలేదు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరట కలిగించే విషయం. వెల్డింగ్ పనులు చేస్తున్న కార్మికులు కూడా సురక్షితంగా బయట పడినట్లు సమాచారం.

# కెసిఆర్ ధోరణి మార్చుకో

మొదటిపేజీ తరువాయి..

చెప్పారు. తోలు తీస్తామని బీఆర్ఎస్ నేతల మాదిరిగా దిగజారి మాట్లాడలేమన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేసిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రెండేళ్లుగా అసెంబ్లీకి రాని కేసీఆర్.. మీడియా సమావేశంలో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభకు రావడానికి కేసీఆర్ భయపడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గొప్ప తీర్పు అని భట్టి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 85 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ భారీ ఆధిక్యతతో ఉంది. గతంలో ఏ రాజకీయ పార్టీని కూడా ప్రజలు ఇంత పెద్ద ఎత్తున దీవించలేదు. ఇందిరమ్మ రాజ్యం ప్రజల పక్షాన నిలబడటం వల్లే ప్రజలు స్వచ్ఛందంగా మాకు మద్దతు ఇస్తున్నారు అని ఆయన వివరించారు. ముఖ్యంగా 65 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన 'తోలు వలుస్తాం' అనే వ్యాఖ్యలను భట్టి తీవ్రంగా ఖండించారు. తోలు తీసుకునే ఉద్యోగం నువ్వు ఎప్పుడు తీసుకున్నావు కేసీఆర్? పదిమందిని కూర్చోబెట్టుకొని తోలు వలుస్తానంటే ఇక్కడ ఎవరూ భయపడే వారు లేరు. నువ్వు అడ్డగోలుగా మాట్లాడినా, మేము మాత్రం దిగజారి ప్రవర్తించము. మా అభివృద్ధి చాటల ద్వారానే మీకు సమాధానం చెబుతాం' అని భట్టి వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభకు వచ్చి ప్రజల సమస్యలపై మాట్లాడాల్సిన బాధ్యత తను కేసీఆర్ విస్మరిస్తున్నారని విమర్శించారు. సభకు వచ్చే ధైర్యం లేకనే బయట ఉండి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. గతంలో జరిగిన ఎన్నికలకు, ఇప్పుడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలకు చాలా తేడా ఉందని భట్టి అన్నారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా, పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించామని, అందుకు ప్రజలు ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన మద్దతు ఇచ్చారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కంటే మెరుగైన ఫలితాలను ప్రజలు ఇచ్చారని, ఇప్పటికైనా కేసీఆర్ తన ధోరణి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల తీర్పును గౌరవించాల్సింది పోయి, విమర్శలకే పరిమితం కావడం ప్రతిపక్షాలకు తగదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## రైతులను జైలుకు పంపిస్తారా?

మొదటిపేజీ తరువాయి..

నిర్మాణంలో కాంట్రాక్టర్ల అలసత్వం వహిస్తు న్నారని తెలిపారు. జిల్లాలో ఎంపీలు, ఎమ్మెల్యేలు దృష్టి సారించి ఎయిమ్స్ కాంట్రాక్టర్లు ఒత్తిడి తెచ్చి నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు.

# కాంగ్రెస్‌ది పక్కా మాఫియా పాలన

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. ఇప్పుడు మీ సమాధానం ఏంటి రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. అభివృద్ధి చేయడం చేతకాదు కానీ, ఉన్న ఆస్తులను కూల్చడంలో మీరు సిద్ధహస్తులని విమర్శించారు. తెలంగాణ ఆస్తులపై బాంబులు వేస్తున్న మాఫియా వెనుక ఉన్న అసలు దొంగలను బయటపెట్టండని డిమాండ్ చేశారు. రాజేంద్ర సింగ్ డిమాండ్ చేసినట్లు పీపుల్స్ ఎంక్వైరీ కమిషన్ వేయాల్సిందేనని డిమాండ్ చేశారు. లేదంటే ఈ బాంబుల సెగ మీ కుర్చీ దాకా రావడం ఖాయమని హెచ్చరించారు.

# ఉద్యోగుల లెక్క తీయండి

మొదటిపేజీ తరువాయి..

సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆయా శాఖల్లో పనులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. శాఖల మధ్య సమన్వయంపై కీలక సూచనలు చేశారు. ప్రతీ సెక్రటరీ వారి వారి శాఖల్లో ఉన్న రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి పూర్తి వివరాలు జనవరి 26వ తేదీలోగా సీఎస్‌కు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జనవరి 26వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని, జనవరి 26వ తేదీలోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకి మారాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# గ్రామాలకు ఇక ఈవీ బస్సులు

మొదటిపేజీ తరువాయి..

సంవత్సరంలో ప్రవేశపెట్టదలచిన 1,450 బస్సులు కూడా ఈవీనే కొనుగోలు చేయాలని సూచించారు. గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని గోదావరి జిల్లాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ముందుగా ఏర్పాటు చేయాలని, వీటికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలవాలని సూచించారు. ఏపీఎస్ ఆర్టీసీలో ప్రవేశపెట్టే ఈ బస్సుల రోడ్ మ్యాప్‌పై సచివాలయంలో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు.

# న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు

- మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే పదివేల జరిమానా
- అధికారులతో సమీక్షించిన కమిషనర్ సజ్జన్నార్

**హైదరాబాద్- నీలగిరివార్త :** నూతన సంవత్సరం సం దర్భంగా భాగ్యనగరంలో పలు ఆంక్షలు విధిస్తున్నట్లు హైద రాబాద్ సీపీ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం క్రిస్మస్, వైకుంఠ ఏకాదశి, న్యూ ఇయర్ బందోబస్తుపై టీజీఐసీసీసీలో పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీపీ సజ్జనార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం నుంచి నగరవ్యాప్తంగా డ్రంకెన్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. మద్యం సేవించి వాహనం నడిపితే రూ.10 వేల జరిమానా, 6 నెలల జైలు శిక్షతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ శాశ్వతంగా రద్దు చేస్తామని హెచ్చరించారు.

# మాజీ ప్రధాని పివికి సిఎం నివాళి

**హైదరాబాద్- నీలగిరివార్త :** భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీ హిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆర్థిక సంస్కరణల దార్శనికుడు మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు అని సిఎం అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని స్థిరత్వం వైపు నడిపిన అపూర్వ మేధావి, బహుభాషా పండితుడిగా, పరిపాలనలో ఆయన తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయన్నారు.



printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
బుధవారం
24.12.2025


# హంసిణి, ధార్మిక స్కూల్స్ లో నరసింహా చిత్ర ప్రదర్శన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని హంసిణి, ధార్మిక స్కూల్స్ లో యానిమేషన్ చిత్రం మహా అవతార్ నరసింహ' ను మంగళవారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా స్కూల్ క్యాంపస్ లోని సెమినార్ హాల్ లో మూవీ షో ఏర్పాటు చేయగా, పాఠశాలల పిల్లలు ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ నరాల సంతోష్ మాట్లాడుతూ ఈ మూవీ షోను సోమవారం, మంగళవారం ప్రదర్శించడం జరిగిందని పిల్లలలో మానసిక ప్రశాంతత కొరకు ఈ సినిమా ప్రదర్శన చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లలలో ఒత్తిడి తగ్గి చదువుపై శ్రద్ధ పెడతారని అన్నారు. ప్రతిరోజు పిల్లలకు అన్నిశీటికన్నా ఉత్తమమైనవి ఇవ్వాలని తాపత్రయ పడుతూనే ఉంటామని, దీనికి సహకరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, టీచర్లు పాల్గొన్నారు.



# సర్పంచ్ లను సన్మానించిన గట్టుపల్ కురుమ సంఘం నాయకులు

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, డిసెంబర్ 23:**

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ లుగా గెలుపొందిన వారికి గట్టుపల్ కురుమ సంఘం అధ్యక్షులు కుండె సత్తయ్య ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులతో కలిసి మంగళవారం గట్టుప్పల్ గ్రామ సర్పంచ్ నామని జగన్నాథం, ఉప సర్పంచ్ ఖమ్మం లక్ష్మయ్య, డిసిసి ఉపాధ్యక్షులు దండు యాదగిరి రెడ్డితోపాటు సంస్థాన్ నారాయణపురం మండలంలోని మల్లారెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ అన్నం మల్లేష్, ఉప సర్పంచ్ నర్రి ఎట్టయ్యను, అదేవిధంగా కురుమ కొత్తగూడెం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ను పూల బొకేలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో కురుమ సంఘం నాయకులు కుండే చిన్న సత్తయ్య, కుండే వెంకటేష్, కుండే బాలయ్య, కుండే బీరప్ప, బండారి శ్రీశైలం, బండారి వెంకటేశం, మందుల నరేష్, మంగ సత్యనారాయణ, మంగ శ్రీశైలం, కుండే మహేష్, కుండే శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎల్పుల వివాహ వేడుక

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి పట్టణ బిఆర్ఎస్ నాయకులు ఎల్పుల కిరణ్ సోదరుడు నోయల్ వివాహ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని నాగపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి సమీపంలోని ఇషా ఫామ్ హౌస్ వేదికగా జరిగిన వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కిరణ్, నాయల్ స్నేహ బృందాలు పెద్ద సంఖ్యలో హాజరై నవ దంపతులను ఆశీర్వదించారు. మాజీ జెట్పీటీసీ ఎల్పుల రవి, పట్టణ నాయకులు కొంగల తిరుపతి రెడ్డి, రాజా రమేష్ మాట్లాడుతూ ఎల్పుల కిరణ్, నాయల్ అంటే ప్రజల మనుషులు అని వారి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి హృదయాలు గెలుచుకున్నారు అన్నారు. ఈ వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు అబ్బాస్, బార్ల సదానందం, బడికెల సంపత్, రాజనర్సు, వోడం సాగర్ బాబు, బెల్లం అశోక్, బెల్లం అరుణ్, తోట సురేందర్, బట్టు రాజకుమార్, కనకం రవి, పల్లె నర్సింహులు, మాసు వెంకటేష్, మంతెన సుమన్, అందే శ్రీకాంత్, ముస్తఫ్, రమేష్ పాల్గొన్నారు..




# మండల పడిపూజ గోడ పత్రాలు ఆవిష్కరణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి శ్రీ హరిహర దేవాలయంలో శనివారం నిర్వహిస్తున్న సామూహిక మహా మండల పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురు స్వామి సదానందం, హరిహర దేవస్థానం భక్త బృందంతో కలిసి గోడ పత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గురుస్వామి సదానందం మాట్లాడుతూ 27వ తేదీన శనివారం మహా మండల పడి పూజ కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. శనివారం ఉదయం ఐదు గంటలకు లక్ష్మి గణపతి హోమం, ఏడు గంటలకు అయ్యప్ప స్వామికి మహా అభిషేకాలు, 10 గంటలకు అమ్మవారి చీరల వేలం, మధ్యాహ్నం 12.30 నిమిషాలకు అన్న ప్రసాదం ఉంటుందని అన్నారు. సాయంత్రం 6 గంటలకు శ్రీశ్రీశ్రీ సంజీవ నంబూద్రి ఆధ్వర్యంలో ఘనంగా పడిపూజ జరుగుతుందని అన్నారు.



# ఒక్క ఓటుతో ఓడినా సర్పంచ్ నేనే!

- చిన్ననారాయణపురంలో ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి
- కాంగ్రెస్ అభ్యర్థి అనితకు, బీఆర్ఎస్ అభ్యర్థి సమాన ఓట్లు
- టాస్‌లో బీఆర్ఎస్ బలపర్చిన జంగిలి అనిత గెలుపు
- కాంగ్రెస్ నాయకులు అభ్యంతరంతో తిరిగి రీకౌంటింగ్
- కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి మెరుగు అనిత ఒక ఓటుతో విజయం

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండల పరిధిలోని చిన్ననారాయణపురం గ్రామం లో పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ రోజు కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి మెరుగు అనితకు, బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి జంగిలి అనితకు సమాన ఓట్లు వచ్చాయి. దీంతో అధికారులు టాస్ వేసి బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి జంగిలి అనిత గెలుపొందినట్లు ప్రకటించారు. కాగా ఈ నిర్ణయంపై కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో తిరిగి రీకౌంటింగ్ నిర్వహించగా కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి మెరుగు అనిత ఒక ఓటుతో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థిపై గెలిచినట్లు ధ్రువీకరణ చేశారు. అయితే సోమవారం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా గ్రామంలో ఒక్క ఓటుతో ఓడిపోయినా సర్పంచ్ నేనే అంటూ బీఆర్ఎస్ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశాడు. విషయం తెలుసుకున్న ఎంపీడీఓ ఉమేష్ పోలీసులకు సమాచారం



ఇచ్చారు. పోలీసులు గ్రామ పంచాయతీ సిబ్బందితో ఫ్లెక్సీలను తొలగించారు. కాగా గ్రామ పంచాయతీలో 8 వార్డులకు గాను ఐదు వార్డులు బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులు గెలుపొందగా ముగ్గురు కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించారు. సోమవారం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఉప సర్పంచ్, బీఆర్ఎస్ బలపర్చిన వార్డు సభ్యులు హాజరు కాలేదు. దీంతో కేవలం సర్పంచ్‌తోపాటు ముగ్గురు కాంగ్రెస్ వార్డు సభ్యులతో మాత్రమే ఎంపీడీఓ ప్రమాణ స్వీకారం చేయించారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

## - ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

విబిజి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలని ఎంసిపిఐయు సిపిఐ, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన – చట్ట ప్రతుల దగ్ధం గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే చట్టబద్ధ హక్కును తీసివేసే కుట్రలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ రోజ్‌గార్ అజీవిక మిషన్ గ్రామీణ్ (విబిజిరాశీజి) చట్టాన్ని తీసుకువచ్చిందని తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని లేకపోతే దారిద్ర రేఖకు దిగువనున్న పేదలకు తీవ్రమైన నష్టం చేకూరుతుందని ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రేటర్ కార్యదర్శి రాచర్ల బాలరాజు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్ అన్నారు. మంగళవారం వామపక్ష పార్టీల పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్ జి రామ్ జి అనే నూతన చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ప్లే కార్డ్స్ ధరించి నిరసన వ్యక్తం చేస్తూ చట్ట ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎంసిపిఐ(యు) నగర కార్యదర్శి మాలోత్ సాగర్ అధ్యక్షతన జరిగిన నిరసనలో వారు మాట్లాడుతూ రాజ్యాంగంలోని 41 వ అధికరణ ప్రకారం ఉపాధి హక్కు కు అనుగుణంగా 2005 సంవత్సరంలో కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా అప్పటి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చిందని ఈ క్రమంలో గత 20 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా పేదలు కూలీలు ఉపాధి పొందుతూ జీవన భృతి కొనుగోలు శక్తి కలిగి ఉంటున్నారని ఇలాంటి పరిస్థితుల్లో 100 రోజులు పని దినాలు గ్యారెంటీ కలిగిన చట్టాన్ని 200 రోజులకు పెంచి దినసరి కూలీ పెరిగిన ధరలకు అనుగుణంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తుంటే ఉన్న చట్టాన్ని నిర్వీర్యపరుస్తూ వి బి జి రామ్ జి పేరుతో అనేక ఆంక్షలతో చట్టాన్ని రూపొందించి రాజ్యాంగ ఉల్లంఘనకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పైగా 90 శాతం నిధులను



కేంద్రం కేంద్రం ఇస్తుండగా ప్రస్తుత నూతన చట్టం ప్రకారం కేవలం 60 శాతం మాత్రమే ఇస్తుందని 40 శాతం రాష్ట్రం భరించాలని పని దినాలను ప్రభుత్వాలే నిర్ణయిస్తాయని విచక్షణ అధికారాలను తమ గుప్పిట్లో ఉంచుకోవడం అంటే తన బాధ్యతల నుంచి తప్పుకోవడమే అని అన్నారు. పేదలకు వ్యవసాయ కూలీలకు నష్టం కలిగించే నూతన కేంద్ర చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని లేక పోతే దేశవ్యాప్తంగా ప్రజా ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) నగర కార్యదర్శి మాలోత్ సాగర్, జిల్లా నగర సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ సుంచు జగదీశ్వర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి ఏరియా కార్యదర్శులు మహమ్మద్ మెహబూబ్ భాష పరిమళ గోవర్ధన్ రాజు ప్రభాకర్ అప్పనపురి నర్సయ్య సిపిఐ నగర నాయకులు జన్ను రవి జాన్ పాల్ చిట్యాల సువర్ణ లలిత తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య సిబ్బంది శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నాం

- నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి.
-కమిషనర్ తో కలిసి స్వెట్టర్ లు పంపిణీ చేసిన మేయర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పారిశుద్ధ్య సిబ్బంది శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నామని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. మంగళ వారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో పారిశుధ్య సిబ్బందికి స్వెట్టర్ల అందజేత కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని పారిశుధ్య సిబ్బందికి స్వెట్టర్లను అందజేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని, చలి కాలం లో రక్షణ కోసం ప్రతి సంవత్సరం స్వెట్టర్ లను అందజేస్తున్నామని అన్నారు. అంతే కాకుండా సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ప్రైవేట్ ఆసుపత్రుల సమన్వయం తో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి సాధారణ పరీక్షల తో పాటు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహిం చేలా చర్యలు తీసుకొంటున్నామని అన్నా రు. వర్షాకాలం లో రెయిన్ కోట్ లతో పాటు వేసవి కాలం లో క్యాప్ లను చలి కాలం లో స్వెట్టర్లను అందజేస్తున్నామని అన్నారు. పారిశుధ్య సిబ్బంది వ్యక్తిగత రక్షణకు పి పి ఈ కిట్ లనున్ కూడా అందజేస్తున్నామని ఈ సందర్భం గా మేయర్ తెలిపారు. ఈ సందర్భం గా




క్రిస్మస్ పర్వదినం ను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కేక్ ను మేయర్, కమిషనర్ లు సంయుక్తం గా కట్ చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఎం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ గోల్కొండ శ్రీను తది త`రులు పాల్గొన్నారు.

# సెక్రడ్ హార్ట్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు

- ప్రభు యేసు క్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, సేవ భావనలు సమాజానికి మార్గదర్శకంమనాలి ఠాకూర్

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 23 :**

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఆయన సతీమణి మనాలి ఠాకూర్ గోదావరిఖని పట్టణంలోని సెక్రడ్ హార్ట్ హైస్కూల్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభు యేసు క్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, సేవ భావనలు సమాజానికి మార్గదర్శకాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆ విలువలను తమ జీవితాల్లో ఆచరించాలన్నారు. విద్యార్థులు మంచి విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందించుకొని భవిష్యత్తులో సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు కోసం అందిస్తున్న నాణ్యమైన విద్యా సేవలను మనాలి ఠాకూర్ ప్రశంసించారు.



# నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేస్తున్నాం

## - బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

125 - గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్, కైసర్ నగర్ లోనీ ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోర్ & ట్రాన్స్ ఫార్మర్ ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై బోరు ప్రారంభించగా, సుమారు 5 లక్షల రూపాయల సొంత నిధులతో బోరును వేయించి నాయి బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కి గారికి సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... సంఘం శరణం గచ్చామి, ఐకమత్యమే మహాబలమని సంఘ సభ్యులందరూ ఐకమత్యంగా ఉండి సంఘ అభివృద్ధికి కృషి చేస్తే వేగవంతమైన అభివృద్ధి సాధ్యమని అన్నారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణపల్లో భాగంగా నూతనంగా బోరును, ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించడం జరిగిందని, రానున్న కాలంలో నాయి బ్రాహ్మణుల సేవా సంఘం భవన నిర్మాణాన్ని పూర్తిచేసి నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఓ మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గడిల వెంకటేశ్వర్లు నాయి, ప్రధాన కార్యదర్శి విఎస్ఆర్ వెంకటేష్ నాయి , మాజీ అధ్యక్షులు రేనయ్య నాయి, మాజీ ప్రధాన కార్యదర్శి



పరమేష్ నాయి, మాజీ ఎలక్షన్ కమిటీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ మరియు సంఘ సభ్యులు, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, ఇబ్రహీం ఖాన్, మూసా ఖాన్, సుంకరి చందు, నాగేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సాయిబాబ, నవీన్, శ్రీరాములు గౌడ్, చంద్ర శేఖర్ గౌడ్, ప్రసాద్, శివా నాయక్, జునైద్, గౌస్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ లో భారీ గా తగ్గిన నేరాలు

## - 2025 వార్షిక నివేదికను వెల్లడించిన సిపి అవినాష్ మహంతి

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త:**

సైబరాబాద్‌లోని గచ్చిబౌలిలో జరిగిన "సైబరాబాద్ పోలీస్ వార్షిక ప్రెస్ మీట్ - 2025" సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి సీనియర్ అధికారులతో కలిసి ప్రసంగించారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో నేర కేసులు 2025లో స్వల్పంగా తగ్గుదల నమోదు చేశాయి, మొత్తం కాగ్నిజబుల్ నేరాలు 2024లో 37,689 కేసుల నుండి ఈ సంవత్సరం 37,243కి తగ్గాయి, ఇది 1.18% తగ్గుదల అని సైబరాబాద్‌లో మొత్తం నేరాలు స్వల్పంగా తగ్గాయి ప్రాధాన్య మూలం సందర్భంగా నేరారోపణలు 2024లో 37,689 కేసుల నుండి ఈ సంవత్సరం 37,243కి తగ్గాయి, ఇది 1.18% తగ్గుదల అని పోలీసులుమొత్తం మీద తగ్గుదల ఉన్నప్పటికీ, ఆస్తి నేరాలు నేరాలలో 15% ఉన్నాయి, ఇది 2024లో 12% నుండి పెరిగింది, తరువాత రోడ్డు ప్రమాదాలు 12% కేసులుగా ఉన్నాయి, ఇది 2024లో 10% నుండి పెరిగింది. మహిళలపై నేరాలు 8% నుండి 9%కి స్వల్పంగా పెరిగాయి, దాడి, హత్య, లైంగిక వేధింపులు వంటి శారీరక నేరాలు 6% నుండి 8%కి పెరిగాయి. సైబర్ నేరాలు 21% వద్ద అతిపెద్ద నేరాల వర్గంగా కొనసాగుతున్నాయి, అయినప్పటికీ దాని వాటా 2024లో 32% నుండి గణనీయంగా తగ్గింది.పోలీసు అధికారులు పెరిగిన నిఘా, దృష్టి సారించిన అమలు డ్రైవ్‌లు మరియు గుర్తింపు మరియు నివారణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వల్ల ఈ స్వల్ప తగ్గింపు జరిగిందని పేర్కొ న్నారు. 2024లో నేరాల సంఖ్య గణనీయంగా పెరగడం అంటే దాదాపు 70%, గత సంవత్సరంతో పోలిస్తే వక్రీకరించబడిందని, ప్రస్తుత గణాంకాలు ఎక్కువగా సాధారణీకరణను ప్రతిబింబిస్తున్నాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి అన్నారు. గత సంవత్సరం కేసుల సంఖ్య గణనీయంగా పెరగడం వల్ల ఈ తగ్గింపు మరింత స్పష్టంగా కనిపిస్తోంది. మేము ముందస్తుగా ఎఫ్ఐ ఆర్‌లు నమోదు చేస్తున్నాము మరియు ఆ విషయంలో ఎటువంటి రాజీ లేదు" అని ఆయన అన్నారు.అయితే, ఆస్తి సంబంధిత నేరాలు, ముఖ్యంగా సేవకుల దొంగతనం మరియు ద్విచక్ర వాహన దొంగతనం కేసులు ఈ సంవత్సరంలో పెరుగుదలను నమోదు చేశాయని అధికారులు గుర్తించారు.సైబర్ నేరాలలో గణనీయమైన తగ్గుదలసైబర్ నేరాల కేసులు అన్ని వర్గాలలో అత్యధికంగా తగ్గాయి, 2024లో 11,914 కేసుల నుండి 2025లో 7,636 కేసులకు తగ్గాయి, ఇది 35.9% గణనీయమైన తగ్గుదలను సూచిస్తుంది. 2024లో, సైబర్ నేరాల సంఖ్య 5,983 నుండి 11,914కి రెట్టింపు అయ్యాయి2025లో సైబర్ నేరాల వల్ల జరిగిన నష్టం ₹404.61 కోట్లుగా ఉంది, ఇది 2024లో నమోదైన ₹793.18 కోట్ల కంటే గణనీయంగా తక్కువ.



పోలీసులు కూడా రికవరీ ఫలితాలను మెరుగుపరిచారు.ఈ సంవత్సరంలో 539 కేసులలో ₹45.51 కోట్లకు పైగా రీఫండ్‌లు వచ్చాయి, అయితే పుట్-ఆన్-హోల్డ్ మొత్తం ₹84.67 కోట్లుగా ఉంది.ఈ సంవత్సరం అత్యంత సాధారణ సైబర్ మోసాలు పార్ట్-టైమ్ జాబ్ స్కామ్‌లు అని గణాంకాలు వెల్లడించాయి, వీటిలో 2,079 కేసులు పౌరులు ₹80.81 కోట్లకు పైగా నష్టపోయారు, ఆ తర్వాత 1,256 కేసులు మరియు ₹229.47 కోట్లకు పైగా నష్టాలతో ట్రేడింగ్ మోసం జరిగింది. స్మిషింగ్ మోసం, దీనిలో 689 కేసులు మరియు ₹15.82 కోట్ల నష్టాలతో నష్టాలు సంభవించాయి. ఆసక్తికరంగా, 'డిజిటల్ అరెస్ట్' మోసం నాటకీయంగా తగ్గింది, 2024లో 1,002 కేసులు ఉండగా 2025లో 117కి తగ్గాయి. కోల్పోయిన మొత్తం కూడా ₹80.57 కోట్ల నుండి ₹15.22 కోట్లకు బాగా తగ్గింది.సైబర్ నేరాల కేసుల్లో అరెస్టులు 2025లో 917కి పెరిగాయి, అంతకు ముందు సంవత్సరం 534గా నమోదయ్యాయి.కేసుల సంఖ్య మరియు ఆర్థిక నష్టాలను తగ్గించడంలో దృష్టి సారించిన అవగాహన ప్రచారాలు, మోసపూరిత ఖాతాలను వేగంగా స్తంభింపజేయడం మరియు బ్యాంకులు మరియు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లతో సమన్వయం కీలక పాత్ర పోషించాయి,సైబర్ నేరాల కేసుల తగ్గుదలపై, కమిషనర్ మాట్లాడుతూ, ప్రజలలో అవగాహన పెరగడం, హెల్ప్‌లైన్ 1930లో సత్వర నివేదిక ఇవ్వడం, బ్యాంకులతో సమన్వయం , డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ప్యాడ్ కీలక పాత్ర పోషించాయనిఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

# కొలువుతీరిన ముదిగొండ గ్రామ సర్పంచ్ పాలకవర్గం

- సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తా
- ముదిగొండ గ్రామపంచాయతీ సర్పంచ్ ముంత విజయలక్ష్మి మల్లేష్ యాదవ్

**దేవరకొండ నీలగిరి వార్త**

నూతనంగా ముదిగొండ గ్రామపంచాయతీ పాలకవర్గం సోమవారం కొలువుదీరింది. సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన ముంత విజయలక్ష్మి మల్లేష్ యాదవ్ మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సమస్యల పరిష్కారమే మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తానని తెలిపారు. గ్రామపంచాయతీ సర్పంచ్ గా తనకు అవకాశం ఇవ్వడంతో తన బాధ్యత మరింత పెరిగిందని గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుధ్యం మంచినీటి సౌకర్యం విద్యుత్తు దీపాల పెంపు వార్డులలో డ్రైనేజీ తొలగింపు రహదారుల మరమ్మతులు తోపాటు పాఠశాలల అభివృద్ధి విద్య వైద్యం ఆరోగ్యం పై దృష్టి సారిస్తానని తన దృష్టికి వచ్చిన ఏ సమస్యను పరిష్కరించే దిశగా తన ప్రణాళికలు ఉంటాయని ఆమె తెలిపారు. సమస్యలు ఆయా వార్డులో వార్డు సభ్యులకు తనకు సమాచారం అందిస్తే వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. గ్రామంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరించాల్సిన మురికి కాలువలు మంచినీటి కుళాయిలు, విద్యుత్తు స్తంభాల విస్తరణ పై దృష్టి సారిస్తానని తెలిపారు. తాను దేవరకొండ ప్రాధాన్యతమైన పనులకు పరిష్కరించే దిశగా పనిచేస్తానని తెలిపారు.



# ఘనంగా భారతరత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 21వ వర్ధంతి

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 21 వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. దేశ ఆర్థిక రాజకీయ పరివర్తనకు కీలకమైన సమయంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని, భారత అభివృద్ధికి బలమైన పునాది వేసిన మహానేత పీవీ నరసింహారావు అని కొనియాడారు.ఆర్థిక సంస్కరణల ద్వారా దేశాన్ని ప్రపంచ పటంపై నిలిపిన ఘనత పీవీ దేనని వారి దూరదృష్టి, సంస్కరణాత్మక ఆలోచనలు నేటికీ దేశానికి మార్గదర్శకమని తెలిపారు. పీవీ నాయకత్వం, సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్, మన్నేపల్లిసాంబశివరావు,వెంకట్రావు,రాజన్,కట్ల శేఖర్,సయ్యద్ గౌస్, అశోక్, కావూరి ప్రసాద్,శేఖర్ ముదిరాజ్, లక్ష్మణ్, గంగల గణేష్, సుదర్శన్, ముజీబ్, వాసు, శ్రీనివాస్ ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# మాట తూలిన నటుడు శివాజీ విమర్శలు రావడంతో క్షమాపణలు

**హైదరాబాద్,డిసెంబర్23 నీలగిరి వార్త**

స్త్రీల వస్త్రధారణపై నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు దుమారం చెలరేగడంతో క్షమాపణలు చెప్పారు. మంచి మాటలు చెప్పే ఉద్దేశంలో రెండు అసభ్య పదాలు దొర్లాయని, వాటి వల్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే క్షమించాలని కోరారు. హీరోయిన్‌ల అందం వాళు వేసుకునే డ్రెస్‌లోనే ఉంటుందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల వేదికగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఎక్స్ వేదిక వీడియో విడుదల చేశారు.ఇటీవల పలువురు హీరోయిన్స్ ఇబ్బంది పడిన సందర్భాన్ని ఉద్దేశిస్తూ 'దండోరా' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడాను. నాలుగు మంచి మాటలు చెబుతూనే రెండు అసభ్య పదాలను ఉపయోగించా. వాటి వల్ల ఎవరికైనా మనోభావాలు దెబ్బ తింటాయి. నేను మాట్లాడింది అమ్మాయిలందరినీ ఉద్దేశించి కాదు. 'బయటకు వెళ్లినప్పుడు మంచి దుస్తులు వేసుకుని ఉంటే మీకు ఈ ఇబ్బంది ఉండేది కాదేమోనమ్మా' అనే ఉద్దేశం తప్ప, ఎవరినీ అవమాన పరచాలని కాదు.

# రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ

రంగారెడ్డి జిల్లా ఫరక్ నగర్ మండల్ చించోడు గ్రామంలో ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ ఆధ్వర్యంలో బుక్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మహాసభ జిల్లా అధ్యక్షులు విద్యార్థులతో మాట్లాడుతూ మనకు విద్య చెప్పే గురువులు భగవంతునితో సమానమని గురువులు చెప్పిన విద్యను క్రమశిక్షణతో ఆచరించి ఉన్నత స్థితిలో ఉంటూ తమకు తోచిన సామాజిక కార్యక్రమాలు సమాజానికి అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫరూక్నగర్ మండల అధ్యక్షులు మరియు పుస్తక కమిటీ చైర్మన్ ఎల్కుర్తి నారాయణ ' మాజీ మండలాధ్యక్షులు హనుమారి మురళీధర్, మాజీ మండలాధ్యక్షుడు ఎల్కుర్తి జగదీశ్వర్, మండల కార్యదర్శి బండారు శంకర్, మండల కోశాధికారి గజవాడ యశ్వంత్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ మల్లిపెద్ది శ్రీనివాస్, జిల్లా యువజన సంఘం కోశాధికారి సామాజికవేత్త నీల రవీందర్ ఆధ్యాత్మికవేత్త నక్క నరసింహులు, చించోడు పాఠశాల ఇంచార్జ్ ఆంజనేయులు, ఉపాధ్యాయులు లక్ష్మీకాంతరావు, రవికుమార్, బాలయ్య, ఉపాధ్యాయురాలు వాణి,తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన షాపూర్‌నగర్ మార్కెట్ వ్యాపారులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

షాపూర్‌నగర్ మార్కెట్‌లో కూరగాయలు, పండ్ల వ్యాపారాలు చేసుకుంటున్న వ్యాపారులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈరోజు కాంగ్రెస్ నాయకులు కూన రఘు గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్‌ను ఆయన నివాసంలో కలిశారు.ఈ సందర్భంగా షాపూర్‌నగర్ మార్కెట్ పరిసరాల్లో పాదచారులు రోడ్లు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యాపారులు తెలిపారు. ముఖ్యంగా మార్కెట్ వద్ద జీబ్రా క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలని, అలాగే వ్యాపారులకు అనవసర ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ పోలీసుల చర్యల్లో సానుకూల మార్పులు తీసుకురావాలని వినతిపత్రం ద్వారా కోరారు.వ్యాపారుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని కూన శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ వ్యాపారులు కల్లు రామ్, పన్నా లాల్, బలరాం, షఫీ, చాంద్, బిల్లా రవి, భాస్కర్, రాకేష్ భాటి, బల్ దేవ్, శ్రీనివాస్, మోజీ రామ్ భాటి తదితరులు పాల్గొన్నారు.



# కొలువుదీరిన తిమ్మాపురం గ్రామపంచాయతీ పాలకవర్గం

**నేరేడుగోమ్ము దేవరకొండ నీలగిరి వార్త**

నేరేడుగోమ్ము మండలంలోని తిమ్మాపురం గ్రామపంచాయతీ పాలకవర్గం సోమవారం ప్రమాణ స్వీకారం గావించగా నూతన పాలకవర్గం కొలువుదీరింది. ఈ సందర్భంగా సర్పంచ్ పంబాల ముత్యం ,ఉపసర్పంచ్ నీలం ఆంజనేయులు మంగళవారం మీడియాతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తన ముఖ్య ఉద్దేశమని గ్రామంలో నేటి నుండి సమస్యల పరిష్కారానికి తమ మొదటి అడుగులు పడతాయని తెలిపారు . ప్రతి సమస్యను తమ దృష్టికి తీసుకువస్తే పంచాయతీ కార్యదర్శి తో పాటు మండల అధికారులతో చర్చించి పరిష్కరించే దిశగా తమ పాలకవర్గం పనిచేస్తుందని తెలిపారు. తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజానీకానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ తమపై మరింత బాధ్యత పెరిగిందని గ్రామంలోని ప్రతి వ్యక్తికి జవాబుదారీగా పనిచేస్తూ అభివృద్ధి సంక్షేమం చేసి చూపిస్తామని ఎన్నికల వరకే రాజకీయాలని ఎన్నికల అనంతరం ప్రజలతో మమేకమై రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవలు అందించే కార్యక్రమాలను రూపొందిస్తామని తెలిపారు. ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తామని తాను సర్పంచ్ గా ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో కలిసి మాట్లాడి ప్రజల అభీష్ట మేరకు ఆమోద యోగ్యమైనటువంటి పనులు చేస్తామని తెలిపారు.



# అట్టహాసంగా కందుకూరి రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు

- పలు సేవా కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు

**తాండూరు,డిసెంబర్ 23 నీలగిరివార్త:**

తాండూరు పట్టణంలో ఘనంగా బీసీ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం యువకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మాత శిశు ఆసుపత్రి దగ్గర అల్పాహారము, పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు, మల్రెడ్డిపల్లిలో యువ నాయకులు అనిత రమేష్ ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ చేశారు. రాము ముదిరాజ్ మిత్ర బృందం ఆధ్వర్యంలో మాతా శిశు ఆసుపత్రి లో అల్పాహారం ,పండ్లు బ్రెడ్డు పంపిణీ చేశారు. యువ నాయకులు అనిత రమేష్ ఆధ్వర్యంలో నిరుపేదలకు చీరలు పంపిణీ చేశారు. మహిళా అధ్యక్షురాలి అనిత ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి విశాల్ మార్ట్ ఆవరణలో ఘనంగా కేక్ కట్ చేసి ఉత్సాహంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ అధ్యక్షులు అనిత రాజ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి జన్మదిన వేడుకలు జరిపారు.వేడుకల్లో పట్టణ ప్రముఖులు రాజకీయ నాయకులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ నిర్మాణాలకి ఆజ్యం పోస్తున్న జి హెచ్ ఎం సి అధికారులు పిర్యాదులు బుట్ట దాఖలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ మక్త మహబూబ్పేట్ 44 సర్వేనెంబర్ లో అక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేసిన బిల్డింగులను సీజింగ్ తొలగించి నిర్మాణాలు చేపడుతుంటే జి హెచ్ ఎం సి అధికారులు వారి దగ్గర లంచాలు తీసుకొని వదిలేస్తుండడంతో ఏలాంటి భయం లేకుండా సీజింగ్ బోర్డు తొలగించి యెదేచ్ఛగా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ పూర్తి చేస్తున్నారు జిహెచ్ఎంసి అధికారులు ఎక్కడ గవర్నమెంట్ భూమిలో పేదలు గుడిసె వేసుకుంటే ఆగమేఘాల మీద వచ్చే జిహెచ్ఎంసి అధికారులు వీళ్ళ దగ్గర మామూలు తీసుకొని వాళ్లకు సలాం కొడుతున్నారా ఇలానే కొనసాగితే మేము కూడా గవర్నమెంట్ స్థలాలలో పేదలతో గుడిసెలు వేయించి నిర్మాణాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం తక్షణమే సీజ్ చేసిన బిల్డింగ్లను ఆపి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే మేము కూడా గవర్నమెంట్ భూమిలో ఇల్లు నిర్మిస్తామని రేవంత్ రెడ్డి గవర్నమెంట్ హైడ్రా పేరుతో ఎంతో మంది ఇళ్లను కూల్చి ఇలాంటి బడా బాబుల కొమ్ము కాస్తున్నారని భావిస్తున్నాను 44 సర్వే నెంబర్ అంతా గవర్నమెంట్ భూమిని గతంలోనే జిహెచ్ఎంసి అధికారులు మరియు రెవిన్యూ డిపార్ట్మెంట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ కింద ఇవ్వడం అయింది ఇందులో ఏడు ఫ్లోర్లు బిల్డింగులు 200 గజాలు 150, 100 గజాల్లో నిర్మిస్తుంటే లంచాల మత్తులో నిద్రపోతున్న జిహెచ్ఎంసి అధికారులు చూస్తూ చూడనట్టు వ్యవహరిస్తున్న వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను అని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు టి. సంతోష్ రెడ్డి తెలిపారు.



# ఆహ్వానం

**ఎల్బీనగర్ నీలగిరి వార్త :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27న లింగోజిగూడ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ ల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ని జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , ఉత్సవ సమితి ప్రతినిధులు మంగళవారం కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.



# “వేడుకలు సిబ్బందిలో పని ఒత్తిడిని తగ్గించి, ఐక్యతను పెంపొందిస్తాయి

- “పోలీస్ శాఖ ఒక కుటుంబంల అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవిస్తూ వేడుకలు నిర్వహించుకోవడం జరుగుతుంది
- “మతసామరస్యంతోనే సమాజ ప్రగతి: క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ తి స్నేహ మెహ్రా ఐపీఎస్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లా పోలీస్ కార్యాలయంలో నేడు క్రిస్మస్ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది క్రైస్తవ మత పెద్దలతో కలిసి ఎస్పీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఈ పండుగ ప్రేమకు, శాంతికి మరియు కరుణకు చిహ్నమని కొనియాడారు. అన్నీ మతాలు సమాజంలో సోదరభావాన్ని, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని తెలిపినారు. పోలీస్ శాఖ అనేది ఒక కుటుంబం వంటిదని, అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవిస్తూ ఇలాంటి వేడుకలు జరుపుకోవడం వల్ల సిబ్బందిలో పని ఒత్తిడి తగ్గి, మానసిక ఉల్లాసం ఐక్యత పెరుగుతుందని ఎస్పీ అభిప్రాయపడ్డారు. జిల్లా ప్రజలందరూ మతసామరస్యాన్ని పాటిస్తూ పండుగలను ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలలో పాస్టర్లు రెవెరెండ్ పవన్ , జాన్ పాల్గొని జిల్లా పోలీసుల సంక్షేమం కోసం, శాంతి కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.రాములు నాయక్ , డిటిసి డిఎస్పి శ్రీనివాసులు,డిటిసి డిఎస్పి జానయ్య వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , ఏఓ ఖజామోహినోద్దీన్, సీఐలు, ఆర్.ఐలు మరియు పోలీస్ కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# విభాగాల మధ్య పరస్పర సమన్వయం ఉన్నప్పుడే మెరుగైన ఫలితాలు

- సహోద్యోగులందరూ ఒకే కుటుంబంలా కలిసి పనిచేయాలి
- విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమన్వయం ముఖ్యం: జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లా పోలీస్ కార్యాలయంలో (డిపిఓ) పని చేస్తున్న వివిధ విభాగాల పోలీస్ అధికారులు సిబ్బందితో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ప్రత్యేకంగా సమావేశమై ‘దిశా నిర్దేశం‘ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని ప్రతి విభాగం పనితీరును, పెండింగ్‌లో ఉన్న దస్త్రాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సవాళ్లను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధించి పలు కీలక సూచనలు మరియు సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో క్రమశిక్షణ అనేది అత్యంత ప్రధానమని, ప్రతి అధికారి సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. కార్యాలయానికి వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి, వారి సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విభాగాల మధ్య పరస్పర సమన్వయం ఉన్నప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయని, సహోద్యోగులందరూ ఒకే కుటుంబంలా కలిసి పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా, నిరంతరం విధుల్లో ఉండే సిబ్బంది మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండటానికి పనిని ప్రణాళికాబద్ధంగా విభజించుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, విధుల్లో పారదర్శకతను పెంచాలని పిలుపునిచ్చారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా, ఉత్సాహవంతమైన వాతావరణంలో పనిచేసినప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని ఆమె ఈ సందర్భంగా వివరించారు. అనంతరం ఎస్పీ జిల్లా పోలీస్ కార్యలయం లోని వివిధ విభగాలను పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్ , డిసిఆర్బి డిఎస్పి జానయ్య , ఏఓ ఖాజా మోహినోద్దీన్ ,ఆర్ఐ డేవిడ్ విజయ్ కుమార్ ,డిపిఓ సిబ్బంది తది తరులు పాల్గొనడం జరిగింది.



# సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చెయ్యండి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

డిసెంబర్ 26 నాడు జరిగే సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించాలని షాపూర్ నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్ర కోసం 1925 డిసెంబర్ 25 నాడు కాన్పూర్ లో ఏర్పడి సంపూర్ణ స్వరాజ్యం అనే నినాదన్ని ఇచ్చిన ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని, స్వతంత్ర పోరాటంలో నేడు వీరులుగా చెప్పుకోనే సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్,భగతసింగ్ లాంటి వారిని విప్లవకారునిగా మార్చిన సిద్ధాంతం మార్క్సిజం అని, ప్రజలందరికి సమాన హక్కులు, దోపిడీ వ్యవస్థను ధ్వంసం చేసి సహజ వనరుల పై ప్రైవేట్ ఆధిపత్యం తొలగించి ప్రజలకు పంచాలనే ఒక గొప్ప ఆశయంతో కమ్యూనిస్టు పార్టీ తన పోరాటాలను నిర్వహిస్తున్న ఏకైక పార్టీ అని అన్నారు.ఈ దేశంలో దున్నేవానికి భూమి, అందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని భూపోరాటం నిర్వహించి అనేక కోట్ల ఎకరాల భూమిని లక్షల కుటుంబాలకు పంపిణి చేసిన చరిత్ర కేవలం సిపిఐ కె చెందుతుందని, ఈ దేశంలో ప్రజలకు ఎన్నికల్లో డబ్బులు పంచకుండా మద్యం పంపిణి చెయ్యకుండా నిజాయితీ గా పోటీ చేస్తున్నామని అందుకే ప్రజలకు కమ్యూనిస్టులు అంటే ఇంకా గౌరవం ఉందని, అందుకే నేడు ప్రజలు కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారని కావున సిపిఐ కార్యకర్తలు ఆవిర్భవ దినోత్సవాన్ని వాడవాడల ఘనంగా నిర్వహించి ప్రజలకు మన చరిత్రను వివరించాలని కోరారు.ఈ కార్యక్రమానికి మండలం కార్యదర్శి స్వామి నాయకత్వం వహించగా మండల సహాయ కార్యదర్శి హరినాథ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్,సిపిఐ నాయకులు నర్సింహా రెడ్డి,మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి,వంశీలు పాల్గొన్నారు.



# ధర్మం, న్యాయం, త్యాగానికి ప్రతీక అయిన వాసవీ మాత ఆశీస్సులు సమాజానికి ఎల్లప్పుడూ ఉండాలి

## - బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 126 - జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట పై గల కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహించిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ధర్మం, న్యాయం, త్యాగానికి ప్రతీక అయిన వాసవీ మాత ఆశీస్సులు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అంతకముందు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ నేటి శంకర్ గుప్తా, ఫౌండర్ చైర్మన్ రేగురి ప్రవీణ్ కుమార్ గుప్తా, గౌరవ చైర్మన్ కాశం కైలాసం గుప్తా, అధ్యక్షులు ఉప్పల రమేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు గుప్తా, ట్రెజరర్ మహంకాళి సురేష్ గుప్తా, అడిషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గంజి స్వామి గుప్తా, జాయింట్ సెక్రెటరీ అంగడి సత్యనారాయణ గుప్తా, ఉపాధ్యక్షులు లక్ష్మీనరసయ్య గుప్తా, షెర్విరాల కృష్ణమూర్తి గుప్తా, పులిగిల్ల నర్సింహులు గుప్తా, గజ్జి ఉపేందర్ గుప్తా, డివిజన్ మైనార్టీ నాయకులు అజమ్, నాయకులు పాపులు గౌడ్, బాబు గౌడ్, మల్లేష్ గౌడ్, జైహింద్, బ్రహ్మానంద చారి, అంజయ్య, మహేందర్, నాని, విగ్నేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ ఎస్‌పీఆర్ గ్లోబల్ స్కూల్‌లో అంబరాన్ని అంటిన క్రిస్మస్ సంబరాలు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ మండలం, గాజులరామారం డివిజన్ చిత్తారమ్మ దేవి నగర్ లో గల శ్రీ ఎస్పీఆర్ గ్లోబల్ స్కూల్ నందు క్రిస్మస్ వేడుకలు అంబరాన్ని అంటినట్లు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి పి సి సి మాజీ ప్రధాన కార్యదర్శి సొంట్టిరెడ్డి పున్నారెడ్డి విచ్చేయగా, ప్రత్యేక అతిథిగా పాస్టర్ వరప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా పాస్టర్ వరప్రసాద్ చిన్నారులకు క్రిస్మస్ పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రేమ, శాంతి, సేవాభావం వంటి విలువలను తెలియజేశారు. అనంతరం పిల్లలతో కలిసి ప్రార్థన నిర్వహించారు.తదుపరి కేక్ కట్టింగ్ కార్యక్రమం నిర్వహించగా, చిన్నారులు డాన్స్, సింగింగ్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.ఈ వేడుకల్లో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని క్రిస్మస్ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.



# ఎన్ హెచ్ ఆర్ సి ఆవిర్భావ దినోత్సవం

**దేవరకొండ నీలగిరి వార్త**

ఎన్ హెచ్ ఆర్ సి మానవ హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా మరింత ముందుకు సాగాలని ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు ఆర్.బి రాథోడ్ అన్నారు . ఎన్ హెచ్ ఆర్ సి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండమల్లేపల్లిలోని జన ప్రియ గార్డెన్లో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ సంస్థ యొక్క ప్రగతి భవిష్యత్తు ప్రణాళికలను సభ్యులకు వివరిస్తూ మానవ హక్కుల ఉల్లంఘన పై అవగాహన సదస్సులను నిర్వహించి మరింత పటిష్టంగా తయారు చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా 70 మంది పైగా ఎన్ హెచ్ ఆర్ సి మహిళలు సైతం ఉన్నారని తెలిపారు. నూతనంగా ఎన్నిసార్లు చేరిన సభ్యులకు ఐడెంటి కార్డులు నియామక పత్రాలను అందించారు. న్యాయపరమైనటువంటి సలహాలు అందించడం కోసం సీనియర్ న్యాయవాది గాజుల ఆంజనేయులు, షౌకత్ అలీ, ముస్తాక్ అలీ మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంఘన పై సభ్యులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని వాటి ద్వారా ఎన్ హెచ్ ఆర్ సి విస్తరించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి నల్గొండ జిల్లా అధ్యక్షుడు తడకమల్ల బిక్షమయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి , లీగల్ అడ్వైజర్ జున్నుదయ దేవరకొండ మండల అధ్యక్షుడు ముసిని అంజన్ కుమార్,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గంజి యాదమ్మ, జిల్లా కార్యదర్శి బండి నరేష్, కోశాధికారి పెద్దిశెట్టి సత్యనారాయణ, ఓ .వెంకటేష్, గార్లపాటి శీను, ఆల్తాఫ్ ,అనిల్, మైనుద్దీన్ ఆరిఫ్, పట్టణ కార్యవర్గంతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కొలువుదీరిన ఇదంపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం

- సమస్యల పరిష్కారానికి ప్రాముఖ్యత
- ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతా
- ఎమ్మెల్యే నేనావతు బాలు నాయక్ సహకారంతో అభివృద్ధి పరుస్తా

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలంలోని ఇదంపల్లి గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడం కోసం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సహకారం తీసుకొని తన వంతుగా కృషి చేస్తానని ఇదంపల్లి సర్పంచ్ పేర్ల సతీష్ అన్నారు. సోమవారం కొలువుదీరిన గ్రామ పంచాయతీ పాలకవర్గం అభివృద్ధి సంక్షేమం వైపు తన అడుగులు వేయడానికి తొలి కడుగులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని తనకు పూర్తి నమ్మకం ఉందని తెలిపారు.దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ దృష్టి సారిస్తారని విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించినటువంటి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లోని మురికి నీరు మురికి కాలువల శుభ్రం శుభ్రత విద్యుత్ స్తంభాల విస్తరణ లైట్లు మంచినీటి సౌకర్యం తదితర అంశాలపై మొదటి ప్రాధాన్యతగా ప్రణాళికను రచించి అభివృద్ధి వైపు తన అడుగులు ఉంటాయని తెలిపారు .తనపై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూనే తనపై బాధ్యత పెరిగిందని వచ్చే ఐదు సంవత్సరాలలో మౌలిక సదుపాయాలతో పాటు విద్యా వైద్యం ఆరోగ్యం లాంటి వాటిపై కూడా దృష్టి సారిస్తానని ఆయన తెలిపారు. చెరువుల పునరుద్ధరణ చెరువుల కాలువలు తో పాటు వ్యవసాయ రైతులకు యూరియా విత్తనాలపై తన పూర్తి ప్రణాళికలు ఉంటాయని తెలిపారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో సర్కారు వైఫల్యం

- రెండేళ్లలో ప్రభుత్వం చేసింది శూన్యం
- పాలకుల ప్రకటనలే తప్ప పరిష్కారం లేదుజర్నలిస్టులకు అన్యాయం చేసే జీవోలెందుకు
- అక్రెడిటేషన్ల జీవో తప్పుల తడక జీవోను వెంటనే సవరించాలి
- కొత్త అక్రెడిటేషన్ కమిటీలు ఏర్పాటు చేయాలిటీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన రెండేళ్లలో జర్నలిస్టులకు చేసిన మేలు శూన్యమని అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రెండేళ్ల తర్వాత ప్రభుత్వం ఆగమేఘాల మీద జారీ చేసిన అక్రెడిటేషన్ల జీవో తప్పుల తడకగా ఉందని అన్నారు. అక్రెడిటేషన్ రూల్స్–2025'ను ఖరారు చేస్తూ జారీ చేసిన జీవో 252 జర్న లిస్టులకు అన్యాయం చేసేదిగా ఉందని, జర్నలిస్టులకు అన్యాయం చేసే ఇలాంటి జీవోలెందుకని ప్రశ్నించారు. ఈ జీవోను వెంటనే సమీక్షించి సవరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జీవో ద్వారా కేవలం కొద్ది మంది జర్నలిస్టులకే మేలు జరుగుతుందని, మెజారిటీ జర్నలి స్టులకు, ముఖ్యంగా చిన్న పత్రికల జర్నలి స్టులకు అన్యాయం జరుగుతుందని ఆయ న ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జీవో ద్వారా ప్రభుత్వం చిన్న పత్రికలను చిదిమేస్తూ మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు చేసిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో 239కు ఈ జీవోకు పెద్ద తేడా ఏమీ లేదని అన్నారు. జర్నలిస్టులను మభ్యపెట్టేందుకు తప్పుడు ప్రకటనలు చేయడం సరైంది కాదని, ప్రభుత్వానికి పెద్దగా ఆర్థిక భారం లేని సమస్యలను కూడా పరిష్కరించకపోవడం శోచనీ యమని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పు సాకుతో ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే హామీ నుంచి తప్పించుకుంటున్నదని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం చేయడం తగదని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఫెడరేషన్ జిల్లా మాజీ కార్యదర్శి పాల్వాయి జానయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అడ్ హక్ కమిటీ ఏర్పాటుతెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన(టీడబ్ల్యూజేఎఫ్) సూర్యాపేట జిల్లా అడ్ హక్ కమిటీ ఏర్పడింది. కమిటీ అధ్యక్షుడిగా పాల్వాయి జానయ్య , కో–కన్వీనర్లుగా ముషం హరి, లింగాల సాయి, శ్రీరాముల కృష్ణ, దోరేపల్లి శ్రీనివాస్, తాందారుపల్లి శ్రీనివాస్, నందిపాటి సైదులు, గూడపూరి ప్రభాకర్ (ప్రభు), ఒగ్గు సోమన్న, కొంగల సతీష్, షేక్ నజీర్, వంగాల వెంకన్న తదితరులు నియమితులయ్యారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు, జిల్లా మహాసభలు జరుగుతాయని ఫెడరేషన వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు.





# బాలల హక్కుల ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**దేవరకొండ నీలగిరి వార్త**

బాలల హక్కులకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ కోరారు. మంగళవారం దేవరకొండ పట్టణ స్థాయి బాలల పరిరక్షణ సమితి సమావేశము మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డి సి పి ఓ గణేష్ మాట్లాడుతూ సమాజంలో బాలల పైన జరుగుతున్న టువంటి అకృత్యాలు రకాలుగా ఉన్నాయని అందులో మొదటిది బాల్య వివాహాలని, పిల్లలను అమ్మడము, దత్తత ఇవ్వడం వంటివి ఉన్నాయన్నారు. పిల్లలు గంజాయి ,సిగిరెట్, డ్రగ్స్ వంటి విషపూరితమైన పదార్థాలు సేకరించడం వంటివి ఉన్నాయని, వీటన్నిటిమీద పిల్లలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదన్నారు. అందుకోసము బాలల పరిరక్షణ సమితి విశిష్టంగా పని చేయాలన్నారు .అందులో భాగంగా మున్సిపాలిటీ లోని వార్డ్ కౌన్సిలర్లు ఈ కార్యక్రమానికి ముఖ్యంగా చైర్మన్ గా వ్యవహరించాలని అన్నారు. మున్సి పల్ కౌన్సిలర్లు లేరు కాబట్టి వార్డ్ ఆఫీసర్లు విధిగా చైర్మన్ గా వ్యవహరించాలన్నారు. దేవరకొండ పట్టణలో ప్రతి వార్డ్ లో యు సి పి సి మీటింగ్ ఏర్పాటు చేయాలి ప్రతి నెల ప్రతి వార్డులో మీటింగ్ పెట్టుకోవాలి పిల్లలపై ఉన్న సమస్యలపై మాట్లాడుకోవాలి కమిటీ సభ్యులందరూ మీటింగ్ కి ప్రతి నెల హాజరు కావాలి బాల బాలికలలో ఏదైనా సమస్య ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకురావాలని బాలలు ఇవ్వవచ్చు సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడుతుంది అన్ని డి సి పి ఓ గణేష్ తెలిపి నారు ప్రాంతాల్లో తండాలు ఎక్కువగా ఉన్నాయని అక్కడ వారి యొక్క చదువు తక్కువగా ఉంటుందని బాల్య వివాహాలు ఎక్కువగా ఉంటాయని ఇటువంటి వాటిని మనము అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి చైర్మన్ చింతా కృష్ణ, సీడీపీఓ చంద్రకళ, ఎల్ సి పి ఓ వెంకన్న, ఐ సి డి స్ సూపర్వైజర్ విజయలక్ష్మి, డి సి పి యు అంజలి,మహేష్ వార్డ్ ఆఫీసర్లు మరియు మెప్మా రిసోర్స్ పర్సన్స్ తది తరులు పాల్గొన్నారు.





# కొండ భీమనపల్లి చెరువు నుండి కాలువలకు నీటి విడుదల

- రైతులు పంటలకు నీటిని సద్వినియోగం చేసుకోవాలి
- కొండ భీమనపల్లి సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

కొండ భీమనపల్లి చెరువు నుండి ఆయా పంట పొలాలకు కాలువల ద్వారా నీటిని కట్ట కొమ్ముతాండ సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్ మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భీమనపల్లిచెరువు సమృద్ధిగా నీటితో జలకళలాడుతుందని చెరువు కింద ఉన్నటువంటి రైతులు వ్యవసాయ పొలాలకు నీటిని ఉపయోగించుకొని సమృద్ధిగా పంటలు పండించాలని ఆమె తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పథకాలను తీసుకురావడంతో పాటు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు సన్నాలకు బోనస్ గా 500 రూపాయలు ఇవ్వడం రెండు లక్షల రూపాయల ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని తెలిపారు. రైతులు నీటి విడుదలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ నేనావత్ శివయ్య నాయక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రామానుజన్ గణిత ఒలంపియాడ్ లో జాతీయ స్థాయిలో సత్తా చాటీన జయ స్కూల్ విద్యార్థులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

రామానుజన్ గణిత అకాడమి రామచంద్రాపురం వారు నిర్వహించిన గణిత ఒలంపియాడ్ ఫైనల్ లెవల్లో జయ ఐఐటి ఒలంపియాడ్ పాఠశాల నుండి15 మంది విద్యార్థులు జాతీయ మరియు జిల్లా ర్యాంకులను సాధించారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్జయవేణుగోపాల్ ర్యాంకర్లను అభినందించారు.5వ తరగతి నుండి జిల్లా మొదటి ర్యాంకు యం. హశ్విత్రెడ్డిజిల్లా రెండవ ర్యాంకు బి. జోష్ణవ్ తేజ్, 6 వ తరగతి నుండి జిల్లా మొదటి ర్యాంకు బి. వివేక్వర్ధన్, జిల్లా రెండవ ర్యాంకు జి. అభయ్, 7వ తరగతి నుండి జిల్లా రెండవ ర్యాంకు జి. సాయిలోకేష్, వై. వీక్షణ8వ తరగతి నుండి ఆల్ఇండియా మొదటి ర్యాంకు డి. కార్తికేయరెడ్డి9వ తరగతి నుండి జిల్లా మొదటి ర్యాంకు వై. వీక్షణ, వి. గౌతమ్రెండవ ర్యాంకు వి.జయసూర్య,10వ తరగతి నుండి ఆల్ఇండియా మొదటి ర్యాంకు ఆర్. రోమ్యానంద్జిల్లా మొదటి ర్యాంకు వి. వైష్ణవి, డి. శ్రీహర్ష ఆర్. విష్ణువర్ధన్, జి. షశాంత్ సాధించారు.ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, తోడ్పడిన తమఉపాధ్యాయ బృందాన్ని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మరియు డైరెక్టర్లు జెల్లాపద్మ మరియు బింగి జ్యోతి అభినందించారు. తమకు సహాయ సహకారాలు అందిస్తున్న తల్లిదండ్రులకు మరియు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.




# కొలువుతీరిన పడమటపల్లి గ్రామ సర్పంచ్ పాలకవర్గం

- సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తా
- పడమటపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పల్ల శ్రీకాంత్ రెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**

నూతనంగా పడమటపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం సోమవారం కొలువుదీరింది. సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన పల్ల శ్రీకాంత్ రెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సమస్యల పరిష్కారమే మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తానని తెలిపారు. గ్రామపంచాయతీ సర్పంచ్ గా తనకు అవకాశం ఇవ్వడంతో తన బాధ్యత మరింత పెరిగిందని గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుధ్యం మంచినీటి సౌకర్యం విద్యుత్తు దీపాల పెంపు వార్డులలో డ్రైనేజీ తొలగింపు రహదారుల మరమ్మతులు తోపాటు పాఠశాలల అభివృద్ధి విద్య వైద్యం ఆరోగ్యం పై దృష్టి సారిస్తానని తన దృష్టికి వచ్చిన ఏ సమస్యను పరిష్కరించే దిశగా తన ప్రణాళికలు ఉంటాయని ఆయన తెలిపారు. సమస్యలు ఆయా వార్డులో వార్డు సభ్యులకు తనకు సమాచారం అందిస్తే వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. గ్రామంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరించాల్సిన మురికి కాలువలు మంచినీటి కుళాయిలు, విద్యుత్తు స్తంభాల విస్తరణ పై దృష్టి సారిస్తానని తెలిపారు. తాను దేవరకొండ ప్రాధాన్యతమైన పనులకు పరిష్కరించే దిశగా పనిచేస్తానని తెలిపారు.



# నగరంలో నగరంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సమావేశం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ జిల్లా కాశిబుగ్గలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పెండేల సంపత్ మాట్లాడుతూ. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన బీసీ సర్పంచులకు ఎ్రా సర్పంచులకు.. వరంగల్ జిల్లా కమిటీ తరపున శుభాకాంక్షలు తెలిపారు.. బీసీల రాజ్యాధికారమే ఎ్రా లక్ష్యం అని ప్రకటించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మపురి రామారావు , జిల్లా నాయకులు కొలిపాక సాంబశివుడు, చిర్ర రాజేష్ కన్న , అడ్డికిచర్ల చాణిక్య , బూర సురేష్ , గరిగే జస్వంత్ , మేదిరి గంగయ్య ,గరిగే సుమతి , రాచర్ల రచన, రాచర్ల కళ్యాణి , అడుప రమాదేవి మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మంగళవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి క్రిస్మస్ కేకును కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీసస్ క్రీస్తు బోధనలు సమాజంలో ప్రేమ, శాంతి, ఐక్యత భావాలను పెంపొందించేలా ఉంటాయని అన్నారు. కళాశాలలో అన్ని మతాల పండుగలను సమాన గౌరవంతో జరుపుకుంటున్నామని, ఇటువంటి వేడుకలు విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మధ్య స్నేహభావాన్ని మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ డాక్టర్ కర్ణాకర్ రావు, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ శేషు, డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, డాక్టర్ బిక్షపతి, డాక్టర్ సత్యమ్మ అలాగే బోధనేతర సంఘం నాయకులు సుశీల్, సుమన్, అనురాగ్ తదితరులు హాజరై క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.




# ఇంటి యజమానులు కార్పొరేషన్ పన్నులు సకాలంలో చెల్లించాలి

## - 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

డివిజన్లోని ఇంటి యజమానులు తమతమ ఆస్తి పన్ను నల్ల పన్ను చెత్త పన్ను ట్రేడ్ లైసెన్స్ పన్ను లను సకాలంలో చెల్లించి మహానగర పాల సంస్థకు సహకరించాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి కోరినారు మంగళవారం రోజున 40 వ డివిజన్లోని ఉర్సు డి కె నగర్ లో కార్పొరేటర్ మరుపల్ల రవి డివిజన్ వార్డ్ ఆఫీసర్ నోటంకి ప్రవీణ్ బిల్ కలెక్టర్ రాజ్ కుమార్ తో కలిసి ఇంటి యజమానులతో సమావేశపరిచి సకాలంలో పన్నులు చెల్లించాలని కోరినారు డివిజన్లో పేరుకుపోయిన ఇంటి పన్ను నల్ల పన్ను చెత్త పన్నుల బకాయి రూపాయలను వెంటనే చెల్లించాలని లేనిచో రెండు దఫాలుగా చెల్లించినట్లయితే నగరాభివృద్ధికి తోడ్పాటు అందించిన వారవుతారని ఆయన అన్నారు. మన డివిజన్లో పూర్తిస్థాయిలో పన్నులు చెల్లించినచో మన డివిజన్ కు ఎక్కువగా నిధులు వస్తాయని ఆయన అన్నారు డీకే నగర్ కాలనీలో అభివృద్ధి కొరకు ప్రజా ప్రతినిధులను అధికారులను అడిగే అవకాశాలు ఉంటాయన్నారు ఇట్టి సమావేశంలో వార్డ్ ఆఫీసర్ నోటంకి ప్రవీణ్ బిల్ కలెక్టర్ రాజ్ కుమార్ డి కె నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కుండె రాజు కార్యదర్శి పోలె పాక మల్లేశం రమేష్ లు ఇంటి యజమాలు ఉన్నారు.



# వారణాసిలో అద్భుతమైన జర్నీ

## - నటిస్తున్నందుకు గర్వంగా ఉందన్న ప్రకాశ్ రాజ్

**హైదరాబాద్,డిసెంబర్23 నీలగిరి వార్త**

మహేశ్‌బాబు కథానాయకుడిగా ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచరస్ మూవీ 'వారణాసి' షూటింగ్ శరవవేగంగా సాగుతోంది. ప్రియాంక చోప్రా కథానాయిక. పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఈ మూవీలో విలక్షణ నటుడు ప్రకాశ్‌రాజ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇందుకు సంబంధించిన అప్‌డేట్‌ను ఆయన స్వయంగా పంచుకున్నారు. ఇందులో నటిస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. వారణాసి' అద్భుతమైన షెడ్యూల్ ముగిసింది. నాలో నటుడి ఆకలిని తీర్చింది. ఎస్.ఎస్.రాజమౌళి, మహేశ్‌బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంక చోప్రాలకు థ్యాంక్స్. మీతో పనిచేయడం ఎంతో ఉత్తేజాన్ని ఇచ్చింది. తర్వాతి షెడ్యూల్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాఅని పేర్కొన్నారు. గతంలో రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'విక్రమార్కుడు' చిత్రంలో ప్రకాశ్‌రాజ్ కనిపించారు. ఇక మహేశ్‌బాబుతో ఆయనది హిట్ కాంబినేషన్. 'రాజకుమారుడు' నుంచి 'గుంటూరు కారం' వరకూ వీరిద్దరూ కలిసి ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించారు. వారణాసి'లో మహేశ్‌బాబు తండ్రి పాత్రలో ప్రకాశ్‌రాజ్ కనిపిస్తారని టాలీవుడ్ టాక్. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటనా లేదు. ఏడాది కాలంగా ఈ మూవీ షూటింగ్ జరుగుతోందని దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ఇటీవల వెల్లడించారు. మరో ఏడెనిమిది నెలల పాటు షూటింగ్ జరుగుతుందని హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్‌తో అన్నారు.

# ఖమ్మంలో వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలు

## - 25న నగరంలో టు కే రన్ జనవరిలో కవితా సంకలనం ఆవిష్కరణ- ఉత్సవాలలో ప్రజలు భాగస్వాములు కావాలి - కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దుద్దుకూరు, మందడపు పిలుపు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 23:**

మాజీ ప్రధానమంత్రి, దీన్ దయాల్ సిద్ధాంతకర్త అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 25న ఖమ్మంలో టుకె రన్ నిర్వహించనున్నట్లు ఉత్సవాల కమిటీ అధ్యక్షులు దుద్దుకూరి వెంకటేశ్వరరావు తెలిపారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాయిపేయి జీవితం, రచనలు, పాలనపై ఒక కవితా సంకలనం తీసుకురానున్నామని తెలిపారు. ఈ కవితా సంకలనానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి 160 వుంది కవులు స్పందించి కవితలు పంపించారని, త్వరలోనే ఆవిష్కరణ చేయనున్నామని తెలిపారు. జయంతి ఉత్సవాల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించ తలపెట్టామన్నారు. సమాజానికి ఒక శక్తివంతమైన స్ఫూర్తినిచ్చే ప్రదాతగా వాజ్‌పేయి ప్రధానమంత్రిగా తన బాధ్యతలను నిర్వహించడమే కాక తాను నమ్మిన సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి ఆదరణ పొందారని అన్నారు. అలాంటి నేతను ఆదర్శంగా తీసుకొని ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలనే ఆలోచనలతో తాము ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను అన్ని రాజకీయ పార్టీలను, పలు స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని ఈ కార్యక్రమాలు చేపడతామన్నారు. రేపు ఖమ్మంలో టూ కే రన్‌ఈ నెల 25న గురువారం ఉదయం పటేల్ స్టేడియం నుండి జెడ్పీసెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దుద్దుకూరి తెలిపారు. ప్రజలందరూ భాగస్వాములై అటల్ బిహారీ వాజ్‌పేయికి ఘనంగా నివాళులర్పించాలన్నారు. అనంతరం ఐఎంఏ హాల్‌లో వాజ్‌పేయి సమకాలీకులను సన్మానించనున్నట్లు తెలిపారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో భాగంగా వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ చేయనున్నామన్నారు. వారితోపాటు నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లను అందజేసి ఆ మేరకు వారిని ఆదుకోవాలని ఆలోచన చేసినట్లు తెలిపారు. ఆరోగ్యపరంగా ప్రజలకు వైద్య సేవలు అందించాలని దృక్పథంతో మెడికల్ క్యాంపు నిర్వహించనున్నామన్నారు. నూతన సంవత్సరం జనవరిలో తలపెట్టిన అటల్ బిహారీ వాజ్పేయి కవితా సంకలనం ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వాములు చేయాలని కృత నిశ్చయంతో ఉన్నామన్నారు. అందుకోసం తమ కవిటీ ఏర్పాట్లలో ఉందన్నారు. జనవరిలో ఈ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజలందరూ తమకు సహకరించి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు వడ్లమూడి సురేష్, కోశాధికారి మల్లెంపాటి రమేష్ పాల్గొన్నారు.




# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - వ్యక్తిగత గోప్యత చాలా అవసరం-సైబర్ క్రైమ్ ఏసిపి సిహెచ్.ఆర్.వి ఫణీందర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 23 :**

దేశంలో సైబర్ క్రైమ్‌లు రోజు రోజుకూ విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలంతా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉందని సైబర్ క్రైమ్ ఏసిపి సిహెచ్.ఆర్.వి ఫణీందర్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్నెట్, కంప్యూటర్లు, మొబైల్ ఫోన్ల ద్వారానే ఎక్కువగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆన్‌లైన్ లావాదేవీలు, సోషల్ మీడియా వినియోగం పెరిగిన నేపథ్యంలో నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులతో ప్రజలను మోసగిస్తున్నారని అన్నారు. ఆన్లైన్లో కష్టపడకుండా డబ్బులు రావాలి, తక్కువ టైంలో ధనవంతులం కావాలి అని ఆశపడేవారు సైబర్ క్రైమ్ కు గురవుతారన్నారు. శ్రమలేని డబ్బు సంపాదన ప్రాడేనన్నారు. ఆన్లైన్లో అప్లికేషన్ ఫిల్ చేయడం, తెలియని మ్యాట్రిమోనీకి ఫోటోలుతో సహా పూర్తి వివరాలు ఇవ్వడం ద్వారా కూడా సైబర్ క్రైమ్ జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. గతంలో ఆధార్ కార్డుతో తీసుకున్న నీ సిమ్ కార్డు పై వేరేవాళ్లు వాడి నేరం చేశారని ఆకేసు మీ మీద పడిందని భయపెట్టి ఒంటరిగా మాట్లాడాలని, డబ్బులు ఇస్తే క్రైమ్ జరగకుండా చూస్తానని చేసేవి సైబర్ క్రైమ్ లే అన్నారు. ఇలా చదువుకున్న వారు, ఉద్యోగులు, వ్యాపారులు కూడా సైబర్ మోసాలకు గురవుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ఫేక్ లింకులు, ఫిషింగ్ మెసేజ్‌లు, లాటరీలు, ఉద్యోగాలు, బహుమతుల పేరిట ఆశ చూపిస్తూ నేరగాళ్లు వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలను దొంగిలిస్తున్నారని ఏసిపి వివరించారు. అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని, తెలియని యాప్లను డౌన్‌లోడ్ చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ముఖ్యంగా ఓటిపి, పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ అకౌంట్ వివరాలు ఎవరికీ చెప్పకూడదని, తాము బ్యాంక్, పోలీస్ ల ప్రభుత్వ అధికారులమని చెప్పి ఫోన్ చేసే వ్యక్తులను నమ్మవద్దని హెచ్చరించారు. వ్యక్తిగత గోప్యతను కాపాడుకోవడమే సైబర్ నేరాల నుంచి రక్షణ పొందడానికి ప్రధాన ఆయుధమని తెలిపారు. సైబర్ నేరానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, అలాగే సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు చేసే అవకాశం ఉందని వివరించారు. ఫిర్యాదు చేయడంలో ఆలస్యం జరిగితే డబ్బు లేదా డేటాను తిరిగి పొందడం కష్టమవుతుందని చెప్పారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు పోలీస్ శాఖ తరఫున పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మీడియా కూడా ఈ విషయంలో కీలక పాత్ర పోషించాలని ఏసిపి కోరారు. సైబర్ నేరాలపై సరైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడం ద్వారా అనేక మోసాలను నివారించవచ్చని అన్నారు. రాష్ట్రంలో ప్రతి పోలీస్ స్టేషన్ లో సైబర్ వ్యక్తులను ఏర్పాటు చేశామని, 7 లక్షల లోపు సైబర్ క్రైమ్ అయితే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, ఏడు లక్షలు దాటి సైబర్ క్రైమ్ జరిగితే సైబర్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఫేక్ కాల్స్ వస్తే భయపడకుండా, అనవసర కాల్స్ కి స్పందించకుండా ఒక్క నిమిషం ఆగి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నామా పురుషోత్తం అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ జె (ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రాం నారాయణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావ్, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి మహేందర్, ప్రెస్ క్లబ్ కోశాధికారి కళ్యాణ్, సీనియర్ నాయకులు తాళ్లూరి మురళి, ఏలూరి వేణు, పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# 28న మహిళా చైతన్య దీప్తి 'ఓల్గా'కు పౌర సన్మానం

## మీడియా సమావేశంలో నిర్వాహకురాలు సుమతి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిశెంబర్ 23:**

ఈ నెల 28న ఖమ్మంలోని వేదిక ఫంక్షన్ హాల్‌లో ప్రముఖ సాహితీవేత్త, కవయిత్రి, కేంద్ర సాహిత్య అకాడమి మహిళా అవార్డు గ్రహీత, ఓల్గాకు పౌరసన్మానం, అభినందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్వేఛ్ఛావరణం నిర్వహకురాలు సుమతి తెలిపారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కార్యక్రమ వివరాలను వివరించారు. ఈ అభినందన కార్యక్రమానికి ప్రముఖ సాహితీ వేత్తలు మృణాళిని, కాత్యాయని విద్మహే, ప్రతిమ, పాటిబండ్ల రజని హాజరు కానున్నట్లు తెలిపారు. తొలుత 'ఓల్గా తీరం' పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఓల్గా రచనలపై ఎగ్జిబిషన్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. అతిథుల సందేశాల అనంతరం ఓల్గా రచనలతో కూడిన నృత్యరూపకాన్ని ప్రదర్శించనునట్లు తెలిపారు. ఇప్పటికే ఓల్గా రచనలపై పలు కాలేజీల విద్యార్థులకు పోటీలు నిర్వహించామని, విజేతలకు వుధ్యాహ్నం తర్వాత బహుమతులు అందచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఖమ్మంలోని అన్ని సాహితీ సంస్థలు సహకరిస్తున్నాయని తెలిపారు. అన్ని రంగాల్లోని మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. సమాజం కోసం నిరంతరం సేవ చేస్తున్న ఓల్గా 75వ వసంతంలోకి అడుగిడిన సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద పాల్గొన్నారు.




# మీ డబ్బు - మీ హక్కుకు మంచి స్పందన

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

జాతీయ ప్రాంతీయ బ్యాంకులలో పదేళ్లకు పైబడిన అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లు వారి వారసులకు అప్పగించేందుకు జిల్లా లీడ్ బ్యాంకు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆధ్వర్యంలో మీ డబ్బు- మీ హక్కు కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జీఎం ముత్యాల గణన్ సుప్రభాత్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ అధికారి గంట కమలాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ డబ్బు - మీ హక్కు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు. తమ కుటుంబ సభ్యులకు సంబంధించి బ్యాంకు ఖాతాల్లో క్లెయిమ్ కానీ డిపాజిట్ లను నిబంధనల ప్రకారం కావాల్సిన ధ్రువపత్రాలు సమర్పించి తీసుకోవాలని సూచించారు.బ్యాంకు ఖాతాదారులు తప్పనిసరిగా కేవైసీ, ఈకేవైసీ చేయించుకోవాలన్నారు.ప్రస్తుతం డిజిటల్ అరెస్టుల పేరుతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని కావున ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీ డబ్బు - మీ హక్కు కార్యక్రమంలో భాగంగా మొత్తం సుమారు 50 మంది నామినీలకు, వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన బ్యాంకుల అంగీకార పత్రాల మొత్తాన్నీ సమర్పించడం జరిగిందన్నారు.నిరంతరంగా జరిగే ఈ ప్రక్రియను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ హవేలి రాజు అన్నారు.ఈ కార్యక్రమంలో టీ బి ఆర్ ఏం జిపిఎస్ చైతన్య కుమార్ నాబార్డ్ డి.ఎం తంగ రవి, ఎస్ ఎల్ బి సి రిప్రజెంటెటివ్ పి. ప్రకాష్ పాల్గొన్నారు.



# ప్రపంచంతో పోటీ పడేలా సింగరేణి సంస్థను తీర్చిదిద్దుతున్నాం





-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
-గ్రీన్ ఎనర్జీ రంగం వైపు సింగరేణి విస్తరణకు చర్యలు
-ఎర్త్ మినరల్స్, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ వైపు దృష్టి సారించాలి
-నూతన జి.ఎం. కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన డిప్యూటీ సిఎం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ -23**

ప్రపంచంతో పోటీ పడేలా సింగరేణి సంస్థను తీర్చిదిద్దుతున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కాలరీస్ కంపెనీ నూతన జి.ఎం. కార్యాలయ భవనాన్ని సింగరేణి సంస్థ సి.ఎం.డి. కృష్ణ భాస్కర్, ఎన్.పి.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ 137వ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కార్మికుల మధ్య జరుపుకోవడం తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ నూతన జీఎం కార్యాలయం విశాలంగా నిర్మించుకొని నేడు ప్రారంభించామని అన్నారు. సింగరేణి సంస్థ నేడు 45 వేల శాశ్వత ఉద్యోగులు, 40 వేల కాంట్రాక్టు ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించిందని అన్నారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గు సరఫరా చేస్తూ ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు సింగరేణి సంస్థ కృషి చేస్తున్నదని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్న విద్యుత్ కేంద్రాలు బొగ్గు వాడుకోవడం కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా మనం సరఫరా చేస్తున్నామని, విద్యుత్ ఉత్పత్తికే కాకుండా వ్యాపార అవసరాలకు కూడా మనం బొగ్గును సరఫరా చేస్తున్నామని అన్నారు. బొగ్గు ఉత్పత్తి కంపెనీలు గతంలో ప్రభుత్వ పరంగానే ఉండేవని, కాలక్రమేణ వచ్చిన మార్పులతో ప్రైవేట్ సంస్థలకు కూడా కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. బొగ్గు మైన్స్ ఆక్షన్ లో ప్రైవేటు సంస్థలు కూడా పాల్గొంటున్నాయని, విదేశాల నుంచి కూడా బొగ్గు దిగుమతి చేసుకునే అవకాశం ఉన్నందున పెరిగిన పోటీలో సింగరేణి కాలరీస్ కూడా తట్టుకొని నిలబడాలని అన్నారు. నాణ్యమైన బొగ్గును మార్కెట్ ధరకు సరఫరా చేయాలని, పోటీని తట్టుకునేలా సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి నాణ్యత పెంచుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. సింగరేణి సంస్థకు మైనింగ్ లో ఉన్న ప్రావీణ్యం మరెవరికి ఉండదని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బొగ్గు తవ్వకాల్లకే పరిమితం కాకుండా సింగరేణి సంస్థ మరిన్ని రంగాలలో రాణించాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచాలని ప్రభుత్వం పాలసీలు రూపొందిస్తున్నాయని అన్నారు. ప్రపంచీకరణలో వస్తున్న మార్పులను సింగరేణి కాలరీస్ సంస్థ అలవర్చుకోవాలని, రేర్ ఎర్త్ మినరల్స్, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ వైపు దృష్టి సారించాలని అన్నారు. గ్లోబల్ స్థాయికి ఎదిగాలని, ప్రపంచ వ్యాప్తంగా సింగరేణి జెండా ఎగరాలని డిప్యూటీ సీఎం అన్నారు. సింగరేణి విస్తరణ ప్రపంచ వ్యాప్తంగా జరిగేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. సింగరేణి సంస్థను లాభాల బాటలో నడిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. సింగరేణి పరిధిలో ఉన్న బొగ్గు బ్లాకులపై కేంద్ర ప్రభుత్వం ఆక్షన్ విధిస్తే బయట ఎవరి చేతిలోకి పోకుండా కట్టుదిట్టమైన ప్రణాళిక అమలు చేస్తున్నామని అన్నారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో కూడా సింగరేణి అడుగు పెట్టిందని, ప్రయోగాత్మకంగా ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్ కూడా నిర్మిస్తామని, రాజస్థాన్ ప్రభుత్వంతో 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు సింగరేణి ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలను పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు డిప్యూటీ సీఎం తెలిపారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను సింగరేణి సంస్థ సిఎస్ఆర్ క్రింద చేపడుతుందని, నాణ్యమైన బొగ్గు అధిక దిగుబడినిచ్చే సత్తుపల్లి ప్రాంతం నుంచి వస్తుందని అన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాలైన కిష్టారం, వెంగళరావు నగర్ , ఎన్టీఆర్ కాలనీ తీవ్ర కాలుష్యంతో ప్రజలు శ్వాస కోస ఇబ్బందులు పడుతున్నారని, ఇక్కడ ఇండ్లు కోల్పోయిన 40కుటుంబాలకు నూతన ఇల్లు నిర్మించామని, మరో 200 ఇండ్లు నిర్మించాల్సి ఉంటుందని అన్నారు. కిష్టారం గ్రామ ప్రజలకు ఆర్&ఆర్ ప్యాకేజీ అందించి మరో చోటుకు తరలించాలని అన్నారు. అంతకుముందు సింగరేణి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని డిప్యూటీ సీఎం కేక్ కట్ చేశారు. అనంతరం డిప్యూటీ సీఎం జివిఆర్ ఓపెన్ కాస్ట్ మైన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, సింగరేణి అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం



- రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ.- ప్రీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న. - నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తో కలిసి కేక్ కట్ చేసి, పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేసిన మంత్రి...
- జిల్లాలోని చర్చిల లైటింగ్, పెయింటింగ్ లకు రూ.45 లక్షలు కేటాయింపు.- క్రైస్తవులకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి, మాజీ ఎమ్మెల్సీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకమని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.మంగళవారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ ఓ సీటీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్,వరంగల్ జిల్లా కలెక్టర్, మాజీ ఎమ్మెల్సీ, నియోజక వర్గం లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పాస్టర్లతో కలిసి క్రిస్మస్ వేడుకల కేక్ కట్ చేయడం తో పాటు, వరంగల్ (తూర్పు) నియోజకవర్గంలోని పాస్టర్ లందరికీ మంత్రి తన సొంత ఖర్చుతో దుస్తులను పంపిణీ చేసి అనంతరం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకలు ప్రేమ దయ కరుణలకు చిహ్నంగా నిలుస్తాయని క్రిస్మస్ వేడుకలు కులము మతము ఎటువంటి సంబంధం లేదని మత సామరస్యాన్ని చాటుతూ ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు. పొరుగువారిని ప్రేమించి వారి తప్పులను క్షమించాలని క్రీస్తు బోధించారని అన్నారు. ప్రేమ సహనం, శాంతి, క్షమ ఈ నాలుగు గుణాలే క్రీస్తు చూపిన మార్గాలని, దీనిని అనుసరించడం ద్వారా క్రీస్తు పట్ల మనం చూపే నిజమైన భక్తి అని అన్నారు. ఏసుక్రీస్తు యావత్ మానవాళిని పాపాల నుండి విముక్తి చేయడానికి శిలువ ఎత్తారని, రక్తాన్ని చిందించి మనుషుల పాపాలను దోషాలను ప్రక్షాళన చేశారని, శాంతి క్షమల సందేశాన్ని తన త్యాగంతో యేసు చాటి చెప్పారని అన్నారు. తన మహిమను ప్రకటించి లోకంలోని పాపాన్ని తొలగించడం కోసం మనుషులకు బదులుగా శిక్షను అనుభవించానని అన్నారు. దేవుడు తాను సృష్టించిన సకల జీవరాశుల్లో వివేకాన్ని జ్ఞానాన్ని ఒక మానవునికి మాత్రమే ఇవ్వడం జరిగిందని అన్నారు. దేవుని ఆదేశాల ప్రకారం శాంతి, సామరస్యాలతో సహోదర భావంతో జీవించాలని అన్నారు. మానవులకు మంచి మార్గాన్ని చూపించడానికి యేసు క్రీస్తును దేవుడు భూమి మీదకు పంపించాడని ప్రవర్తనతో ప్రబోధనలతో మానవాళికి ఏసుప్రభు దిశా నిర్దేశం చేశారని అన్నారు .క్రిస్టియన్ మైనార్టీల సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని, దేశంలో సర్వ మతాలకు రక్షణ కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతం లో కన్నా ఇప్పుడు ప్రత్యేకం గా క్రిస్మస్ సందర్భంగా జిల్లాలోని చర్చ్ ల పెయింటింగ్స్, లైటింగ్ కొరకు చర్చ్ కు రూ.30 వేల చొప్పున రూ 45 లక్షలు కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి కు ధన్యవాదాలు తెలిపారు .ఈ సందర్భంగా పాస్టర్లు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి కొండ సురేఖతోపాటు మేయర్ జిల్లా కలెక్టర్, మాజీ శాసన మండలి సభ్యులు పాల్గొని ప్రజలకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు. తెలియజేశారు.నగర మేయర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రిస్మస్ పర్వదినం సందర్భం గా ఇదే వేదికలో వేడుక లు నిర్వహించుకోవడం సంతోషం గా ఉంటుందని స్వంత ఖర్చులతో కొండా దంపతులు క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తారని, ప్రపంచ వ్యాప్తం గా ఏసుక్రీస్తు జన్మదినం సందర్భం గా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ పండగ అని అన్నారు. వరంగల్ నగరం లో చర్చి ల కలరింగ్ కు ముఖ్యమంత్రి నిధులు కేటాయించడం హర్షణీయం అని అన్నారు. మంత్రి ఆదేశం మేరకు నగర పరిధి లో చర్చి లు ఉన్న ప్రాంతాల్లో కార్పొరేషన్ తరపున శానిటేషన్ ,లైటింగ్ ఏర్పాటు అనవాయితీ గా వస్తుందని ,ఈ సారి కూడా రూ.10 లక్షలు వెచ్చించడం జరిగిందని మేయర్ అన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏసు క్రీస్తు అనగానే కరుణ,దయ అనే రెండు పదాలు ఎప్పుడూ గుర్తుకు వస్తాయని, మనలో సోదరభావాన్ని ప్రదర్శించినపుడే యేసుక్రీస్తు వలే దగ్గరకు వచ్చి ఆత్మీయత వ్యక్తం అవుతుందని, సోదరభావం ద్వారానే మానవతావాదం ఏర్పడుతుందని అన్నారు. మనతో పాటు నలుగురికి సహాయం చేద్దామనే ఆలోచన గొప్ప విషయం అని,మంత్రి మాజీ ఎమ్మెల్సీ లు సుమారు 250 మంది పాస్టర్లకు సూట్లను అందజేయడం గొప్ప విషయం అని, సొసైటీలో తీసుకోవడం కాకుండా ఇవ్వడం చూస్తున్నామని అన్నారు.మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినంను పురస్కరించుకొని 250 మంది చర్చ్ ఫాదర్స్ లకు సూట్ లను అందిస్తామని, అందరూ వివాదాలకు తావులేకుండా ఐక్యం గా ఉండాలని, చిన్న చిన్న సమస్యలు వస్తే పరిష్కరిస్తున్నామని, భవిష్యత్ లో అందరికీ అండగా ఉంటామని, క్రీస్తుకు భక్తులకు మధ్య వారధిగా ఫాదర్ లు ఉంటారని వారి ఆశీస్సు లు అందరి పైన ఉండాలని అన్నారు. పాస్టర్ ల కోరిన మేరకు స్మశాన వాటికకు రెండు వాహనాలతో పాటు ఫ్రీజర్,మైక్ ను అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ క్రిస్మస్ వేడుకల సందర్భంగా విందు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో జీడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఆదనవు కలెక్టర్. సంధ్యారాణి, ఆర్డీఓ సుమ, కార్పొరేటర్లు భోగి సువర్ణ, కావేటి కవిత, చింతాకుల అనిల్ కుమార్, పోశాల పద్మ, మరుపల్ల రవి, బాల్నే సురేష్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, ఫుర్ఖాన్, ఫాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.

# రవాణాశాఖ డిప్యూటి కమిషనర్ - కిషన్ నాయక్ అరెస్ట్

- రూ.12కోట్లకు పైగా విలువైన ఆస్తుల గుర్తింపు

**హైదరాబాద్,డిసెంబర్23 నీలగిరి వార్త**

రవాణాశాఖ మహబూబ్‌నగర్ డిప్యూటీ కమిషనర్ కిషన్ నాయక్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఉదయం 5గంటల నుంచి సోదాలు నిర్వహించిన అధికారులు రూ.12కోట్లకు పైగా విలువైన ఆస్తులకు సంబంధించిన ధ్రువపత్రాలు, డాక్యుమెంట్స్, బంగారం స్వాధీనం చేసుకున్నట్టు ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. హైదరాబాద్, నిజామాబాద్, కామారెడ్డి ప్రాంతాల్లో అక్రమ ఆస్తులను గుర్తించామన్నారు. హైదరాబాద్‌లో ఆరు చోట్ల, నిజామాబాద్‌లో మూడు చోట్ల, నారాయణఖేడ్‌లో 3 చోట్ల సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. నారాయణఖేడ్‌లో 30 ఎకరాలు, నిజామాబాద్‌లో 10 ఎకరాల భూమికి సంబంధించి అక్రమ ఆస్తులను గుర్తించినట్లు వెల్లడించారు. పాట్ మార్కెట్ లోని అజిత్ గోల్డ్ దుకాణంలో కిషన్ నాయక్ పేరిట ఉన్న బంగారాన్ని తీసుకువచ్చి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఒక కిలో బంగారంతో పాటు, నిజామాబాద్‌లో లహరి అంతర్జాతీయ హోటల్, అపార్ట్‌మెంట్లకు సంబంధించిన పత్రాలను గుర్తించారు. డాక్యుమెంట్ విలువ ప్రకారం రూ.12 కోట్ల పైగా అక్రమ ఆస్తులు గుర్తించామని, బహిరంగ మార్కెట్లో వాటి విలువ రెండింతలు ఉండవచ్చని ప్రాథమికంగా అంచనాకు వచ్చామన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని అతని బంధువు విజయ్ ఇంట్లో పలు డాక్యుమెంట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. కిషన్ నాయక్ కస్టడీలోకి తీసుకొని మరిన్ని వివరాలు తెలుసుకుంటామని ఏసీబీ అధికారులు చెబుతున్నారు.

# శివనగర్ లో మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహ ఏర్పాటుకు సహకరించండి

- మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం అందించిన
- శివనగర్ మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహా స్థాపన కమిటీ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాల విద్యా ప్రాధాత మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహాన్ని శివనగర్ లో ఏర్పాటు చేస్తున్నామని మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహ కమిటీ అధ్యక్షుడు చిర్ర రాజేష్ ఖన్నా కార్యదర్శి రేణుకుంట్ల శివ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖమాత్యులు శ్రీమతి కొండా సురేఖని కలవగా వారు సానుకూలంగా స్పందించి విగ్రహ ఏర్పాటులో తనవంతుగా అవసరమైన సహాయం చేస్తానని అన్నారు.మంత్రి కొండా సురేఖ ని కలిసిన వారిలో మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహ కమిటీ అధ్యక్షులు చిర్ర రాజేష్ ఖన్నా కార్యదర్శి రేణుకుంట్ల శివ 35 వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీ రామ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# సమర్థవంతం గా బయో కంపోస్ట్ యూనిట్ లను నిర్వహించాలి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.
- బాలసముద్రం నయీం నగర్ ప్రాంతాల్లో బయో కంపోస్ట్ యూనిట్ పరిశీలన...- వెహికల్ షెడ్ ను ప్రొఫెషనల్ గా తీర్చిదిద్దాలి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సమర్థవంతం గా బయో కంపోస్ట్ యూనిట్ లను నిర్వహించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.మంగళవారం హన్మకొండ పరిధి బాల సముద్రం, నయీం నగర్ లోగల బయో కంపోస్ట్ యూనిట్ లను ఇదే ప్రాంతం లో జీ డబ్ల్యూ ఎం సి నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ ను కమిషనర్ క్షేత్ర స్థాయి లో సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ వెహికల్ షెడ్ లో వాహనాలకు మరమత్తులు వెంటనే చేపట్టాలని వెహికల్ షెడ్ ను ప్రొఫెషనల్ గా తీర్చిదిద్దాలని ఇందుకు సంబంధించిన మార్పు వారం లోగా కనిపించాలని మరమత్తుల కోసం షెడ్ కు వచ్చే వాహనాలు ఒక వైపు వర్కింగ్ వాహనాలు ఒక వైపు హెవీ వాహనాలు ఒక వైపు జే సి బి లు ఒక వైపు ఉండేలా చూడాలని కమిషనర్ అన్నారు.బయో కంపోస్ట్ యూనిట్ లలో ఎప్పటికప్పుడు ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచుతూ వెళ్లాలని తయారు చేసిన కంపోస్ట్ (మెన్యూర్) ను విక్రయించాలని ఇందుకోసం ప్రొఫెషనల్ గా ప్యాక్ చేసి దానిపై జీ డబ్ల్యూ ఎం సి ఎంబ్లం (ముద్ర) ఉండేలా చూడాలని కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ లు మహేందర్ మాధవి లత డి ఈ కార్తీక్ రెడ్డి సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ ఏ ఈ లు సంతోష్, ఫణి సానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్రామ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# బంగారం వెండి ధరలు మరంత దూకుడు

- భారీగా పెరిగిన ధరలు

**హైదరాబాద్,డిసెంబర్23 నీలగిరి వార్త**

పసిడి ధరల పరుగు అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతోంది. రోజురోజుకూ పెరగడమే తప్ప తగ్గడం జరగడం లేదు. దేశీయంగా సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర ఒక్కరోజులోనే రూ.2,650 మేర పెరిగి రూ.1,40,850కు చేరింది. సోమవారం 99.9 స్వచ్ఛత కలిగిన పసిడి రూ.1,38,200గా ఉంది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం సాయంత్రానికి 10 గ్రాముల ధర రూ.1,40,820 పలుకుతోంది. ఈ ఒక్క ఏడాదిలోనే బంగారం రూ.61,900 పెరిగింది. 2024 డిసెంబర్ 31న 10 గ్రాముల పసిడి రూ.78,950గా ఉండగా.. నేడు 78 శాతం పెరిగి రూ.1.50 లక్షల దిశగా దూసుకెళ్తోంది.మరోవైపు వెండి కూడా సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. దిల్లీలో కిలో వెండి ధర ఒక్కరోజులోనే రూ.2,750 పెరిగి రూ.2,17,250కి చేరింది. ఈ ఒక్క క్యాలెండర్ సంవత్సరంలో వెండి దాదాపు రూ.1,27,550 పెరిగింది. గతేడాది డిసెంబర్ 31 నాటికి కిలో వెండి ధర రూ.89,700గా ఉంది. అంటే దాదాపు 142.2 శాతం వృద్ధి నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సు 4,500 డాలర్లకు సమీపించడంతో దేశీయంగా అదే స్థాయిలో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. మరోవైపు వెండి సైతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు తొలిసారి 70 డాలర్ల మార్కు దాటింది.వచ్చే ఏడాది మరోసారి అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత పెడుతుందన్న అంచనాలతో సురక్షిత పెట్టుబడి సాధనాలుగా మదుపర్లు భావిస్తుండడంతో బంగారం, వెండి ధరలు పెరుగుతున్నాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ పేర్కొన్నారు. దీనికి భౌగోళిక అనిశ్చితులు కూడా తోడయ్యాయని పేర్కొన్నారు. అమెరికా మూడో త్రైమాసికానికి సంబంధించి వెలువడే రెండో అంచనాలపై మదుపర్లు దృష్టి సారించే అవకాశం ఉందని అనలిస్టులు చెబుతున్నారు. అమెరికా ఆర్థిక పరిస్థితిపై అంచనాలతో పాటు, ఫెడరల్ రిజర్వ్ భవిష్యత్ నిర్ణయాలపై ఇది ప్రభావం చూపుతుందని పేర్కొంటున్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# డ్రైనేజీ మట్టి కుప్పల తొలగింపుతో ప్రజలకు ఊరట

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 23 :**

32వ డివిజన్ ఎన్టిపిసి అంబేద్కర్ కాలనీలో ఆరు నెలల క్రితం సెంట్రల్ డ్రైనేజీ పనులు చేపట్టినప్పటికీ, తవ్వకాల్లో ఏర్పడిన మట్టి కుప్పలను తొలగించకపోవడంతో వాహనదారులు, ముఖ్యంగా సైకిల్‌పై ప్రయాణించే వారు తరచూ జారి పడిపోతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని రామగుండం మున్సిపల్ ఇన్‌చార్జి కలెక్టర్ అరుణ శ్రీకి స్థానికులు వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఇన్‌చార్జి కలెక్టర్ అరుణ శ్రీ వెంటనే చర్యలు చేపట్టి డ్రైనేజీ పనుల సమయంలో పేరుకుపోయిన మట్టి కుప్పలను తొలగించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో సమస్యకు పరిష్కారం లభించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ పాషా, రామగుండం మున్సిపల్ ఎన్టిపిసి సూపర్వైజర్ కుమ్మరి సూర్యలకు, అలాగే సమస్యపై సత్వర స్పందన చూపిన ఇన్‌చార్జి కలెక్టర్ అరుణ శ్రీకి 32వ డివిజన్ అంబేద్కర్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పగడపల్లి నారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ చర్యల వల్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# మానవతకు మారుపేరుగా - ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతుల సేవ

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 23 :**

అంతర్గాం మండలం మర్రిపల్లి గ్రామంలోని చర్చి పాస్టర్ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న విషయం మాజీ కార్పొరేటర్ సన ఫక్రుద్దీన్ ద్వారా తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వెంటనే స్పందించారు. క్రిస్మస్ పండుగ శుభసందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే తన సతీమణి మనాలి ఠాకూర్‌ను గ్రామానికి పంపించి పాస్టర్ కుటుంబానికి సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పాస్టర్‌కు అవసరమైన రేషన్ సామగ్రిని అందించడంతో పాటు, ఆయన కుటుంబ సభ్యులకు బట్టలను పంపిణీ చేశారు. పండుగ వేళ పేద కుటుంబానికి అండగా నిలిచి మానవతా దృక్పథానికి నిదర్శనంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, పండుగల సమయంలో ఎవ్వరూ కష్టాల్లో ఉండకూడదన్నదే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆశయమని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, మత, కుల భేదాలు లేకుండా సేవ చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే దంపతుల సేవాభావాన్ని అభినందించారు.



# గుర్తింపు సంఘం పై మండిపడ్డ - కంపెల్లి సమ్మయ్య

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి గుర్తింపు కార్మిక సంఘం నాయకులు తీరు పై కార్మిక సంఘం కేంద్ర కమిటీ నాయకులు కంపెల్లి సమ్మయ్య మండిపడ్డారు. 136 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థలో ఈ సంవత్సరం ఆవిర్భావ దినోత్సవం వేడుకలను అంపశయ్య మీద పెట్టిన ఘనత గుర్తింపు సంఘం నాయకులకు చెందిందని అన్నారు. ప్రతి సంవత్సరం కోల్ బెల్ట్ వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో సింగరేణి మైదానంలో ఘనంగా జరుపుకునే పండుగ సింగరేణి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు అని అన్నారు. ఐ.ఎన్.టి.యు.సి సంఘం పోరాటంతో ఆరంభమైన వేడుకలు నేడు లేకపోవడం గుర్తింపు సంఘం పనితీరుకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకోవడంలో ఉన్న శ్రద్ధ కార్మికుల పై లేదని ఆరోపణలు చేశారు. కార్మికుల హక్కుల కోసం వారి యోగక్షేమాల కోసం పోరాటం చేయాలని అందుకు తమ కూడా అండగా ఉంటామని సమ్మయ్య అన్నారు.



# అక్రమాలకు అడ్డుకట్ట పడడంతోనే ఎమ్మెల్యేపై నిందలు





- స్వప్రయోజనాల కోసమే విమర్శలు
- రామగుండం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 23 :**

రామగుండం పట్టణంలో కూల్చివేతల అంశాన్ని ఆసరాగా చేసుకుని కొందరు నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని రామగుండం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ విమర్శించారు. రామగుండం పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ, గతంలో రామగుండంలో ఎవరు ఎమ్మెల్యేగా ఉన్నా అక్రమ కార్యకలాపాలు కొనసాగించిన కౌశిక హరి, ప్రస్తుతం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎన్నికైన తర్వాత వాటికి అవకాశం లేకపోవడంతో ప్రజలపై ప్రేమ ఉన్నట్టుగా నటిస్తూ ఎమ్మెల్యేపై నిందలు వేస్తున్నారని ఆరోపించారు. ఇది ప్రజల పట్ల ఉన్న ఆందోళన కాదని, తన స్వప్రయోజనాల కోసమే చేస్తున్న ప్రయత్నమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన దళిత నాయకులను బహిరంగంగా అవమానించిన వ్యాఖ్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలను ప్రామాణికంగా తీసుకుని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీసు అధికారులను కోరారు. మాజీ కౌన్సిలర్ ఇసంపల్లి అంజల్ మాట్లాడుతూ, వివిధ కర్మాగారాల్లో జరిగిన అక్రమ వసూళ్లకు సంబంధించిన వివరాలు, ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. సీనియర్ నాయకులు అప్పాసి శ్రీనివాస్ మాట్లాడుతూ, రామగుండం విలువలతో కూడిన ప్రాంతమని, సంస్కారం లేకుండా మాట్లాడటం సరికాదన్నారు. ఇకపై ఇలాంటి వ్యాఖ్యలు సహించబోమని హెచ్చరించారు. మహిళా నాయకురాలు సురతార మాట్లాడుతూ, గత 40 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి ఇప్పుడు జరుగుతుంటే సంతోషించాల్సింది పోయి నిందలు వేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పార్టీలు మారుతూ రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బొద్దుల శంకర్, ఎండి మోహిన్, నాయకులు సాదు రమేష్ పటేల్, ఎండి తాజ్ భాయ్, పల్లికొండ రాజేష్, ఎండి జబ్బర్, ముంతాజ్, ఎండి యూసుఫ్ ఖాన్, యాకూబ్, కలవేణి చందు, లడ్డు బాయ్, హీరోలాల్, బట్టారి ప్రణయ్, సాయి, ఇమ్రాన్, సురతార, రజిత, వెంకటమ్మ, చిరు వ్యాపారులు ఎండి యూసుఫ్, అప్పు, అనూజ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆవిర్భావ వేడుకలు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జి.ఎం కార్యాలయంలో మంగళవారం సింగరేణి 136 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ ముందుగా పతాక ఆవిష్కరణ చేయగా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఏరియా జి.ఎం రాధాక్రిష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సరం సింగరేణి కంపెనీ నిర్దేశించిన ఉత్పతి లక్ష్యం 48.43 మెట్రిక్ టన్నులు కాగా 41.11 బొగ్గు ఉత్పత్తి 85% శాతం మేరకు సాధించడం జరిగిందని అన్నారు. మందమర్రి ఏరియా నిర్దేశించిన లక్ష్యం 19.27 లక్షల టన్నులు కాగా 12.07 లక్షల టన్నులు 63% శాతం ఉత్పత్తి జరిగిందని చెప్పారు. పోటీ మార్కెట్ లో నాణ్యత లేని బొగ్గు ఉత్పత్తి కారణంగా ఆగస్టు నాటికి 27.6 కోట్ల నష్టం వచ్చిందన్నారు. నాణ్యత లేని బొగ్గు వల్ల వ్యయం టన్నుకు 4231 రూపాయలు నష్టం వాటిల్లుతుందని చెప్పారు. ఏరియాలో 5976 రిటైర్మెంట్ కార్మికులకు సి.పి.ఆర్.ఎం.ఎస్ ద్వారా 8 లక్షల కార్పొరేట్ వైద్య బీమా కంపెనీ అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టూ జి.ఎం జీ.ఎల్. ప్రసాద్, సీఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షుడు రమేష్, డీ.జి.ఎం పర్సనల్ అశోక్, ఏరియా సీనియర్ అధికారి శంకర్, రాజలింగు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీలో చేరిన కొలనూరు మాజీ ఎంపీటీసీ బీఎస్పీ గ్రామ శాఖ రామన్నపేట నాయకులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కందువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఇస్తారి ప్రవీణ్ బిఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షుడు మెరుగు వెంకటేశం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మెరుగు దేవయ్య,ప్రశాంత్ వార్డు సభ్యులు పల్లె పరమేశ్వర్,రామన్న పేట గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు వార్డు సభ్యులు ఎర్ర కావ్యలు సుమారు 100 మంది రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు.. ఈ సందర్భంగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కందువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు నూతన వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశీ వారిని ఘనంగా సత్కరించారు గ్రామాలతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని తెలిపారు..నూతన పాలకవర్గానికి తన వంతు సహాయ సహకారలు అందిస్తామని తెలిపారు.



# చంద్రబాబును విమర్శించే ముందు ఆత్మావిమర్శన చేసుకో కేసీఆర్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును విమర్శిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల టీడీపీ నాయకులు మండిపడ్డారు. మందమర్రి పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నాగపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి పాత బస్టాండ్ వద్ద మంగళవారం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్, మహిళా అధ్యక్షురాలు జూపాక సంధ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తే నీళ్ళు, నిధులు, నియామకాలు కాపాడుకుంటామని లేకుంటే ఆంధ్రవాళ్ళు దోచుకుంటారని చెప్పినా కేసీఆర్ 1200 మంది విద్యార్థుల ఆత్మాబలిదానాల మీద గద్దెనెక్కిన కేసీఆర్ కుటుంబ అంటూ ఆరోపణలు చేశారు. పదేళ్ల పాటు పాలన సాగించి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చి గత ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయి ఫామ్ హౌస్ కు పరిమితమై కేసీఆర్ మాట్లాడిన మాటలను వెంటనే భేషరతుగా వాపస్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. చంద్రబాబును విమర్శించే నైతికత కేసీఆర్ కి లేదన్నారు. మళ్ళీ చంద్రబాబు నాయుడును పై ఇలాంటి పిచ్చిపిచ్చి అసత్యపు మాటలను మాట్లాడితే తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు భూమిని సుగుణ, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పారుపెల్లి శ్రీను, సీనియర్ నేత కోడిపెల్లి రాజయ్య, గణపతి రమాదేవి, నరసమ్మ మల్లేశ్వరి, ఉమ పాల్గొన్నారు.



# ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్

- వరదలు,పారిశ్రామిక ప్రమాదాల నివారణపై దృష్టి
- సమన్వయంతో ముందుకు సాగిని వివిధ శాఖలు

**హైదరాబాద్,డిసెంబర్23 నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ సహకారంతో, వరదలు,పారిశ్రామిక ప్రమాదాల ప్రతిస్పందన అంశాలపై 22 డిసెంబర్ న తొలిసారిగా రాష్ట్ర స్థాయి మాక్ ఎక్సర్‌సైజ్‌ను నిర్వహించింది. ఇటీవలి సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రంలో అనూహ్యమైన ,వివరణలేని వాతావరణ మార్పులు చోటుచేసుకుంటూ, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో అకస్మాత్తుగా భారీ వర్షాలు ,ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. అదేవిధంగా, ఇటీవల కాలంలో రాష్ట్రం కొన్ని ప్రధాన పారిశ్రామిక ప్రమాదాలకు కూడా సాక్ష్యంగా నిలిచింది. వరదలకు గురయ్యే ప్రాంతాల ఆధారంగా ఈ మాక్ ఎక్సర్‌సైజ్‌ను 12 జిల్లాల్లో ఖమ్మం, వరంగల్, కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, హైదరాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి మరియు హనుమకొండలో నిర్వహించారు. ప్రధాన పారిశ్రామిక ప్రాంతాల ఆధారంగా ఈ మాక్ ఎక్సర్‌సైజ్‌ను 5 జిల్లాల్లో సంగారెడ్డి, మెడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, నల్గొండ అలాగే హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో నిర్వహించారు. మాక్ ఎక్సర్‌సైజ్‌ల ప్రధాన లక్ష్యాలు రాష్ట్రం, జిల్లాలు మరియు వివిధ శాఖల సన్నద్ధతను పరీక్షించి మరింత బలోపేతం చేయడం, ఇన్సిడెంట్ రెస్పాన్స్ సిస్టమ్స్‌ను కార్యరూపంలోకి తేవడం, శాఖల మధ్య సమన్వయం మరియు అత్యవసర మద్దతు విధుల ప్రభావాన్ని అంచనా వేయడం, అలాగే జిల్లా కలెక్టర్లు మరియు ఇతర ఏజెన్సీల పాత్రలపై స్పష్టత కల్పించడం జరిగింది. మాక్ ఎక్సర్‌సైజ్‌లు వరద ప్రమాద హెచ్చరిక సంకేతాలు అత్యవసర విధానాలపై మెరుగైన అవగాహనను కల్పించాయి. ముందస్తు హెచ్చరిక,సమాచార వ్యవస్థల ప్రభావాన్ని పరీక్షించి లోపాలను గుర్తించారు. శాఖలు,స్పందన బృందాల పాత్రలు, బాధ్యతలు మరింత స్పష్టంగా అవగాహనకు వచ్చి సమన్వయం మెరుగుపడింది. సకాలంలో ప్రజలను తరలించడం, సురక్షిత తరలింపు మార్గాలు మరియు ఆశ్రయాలను గుర్తించడం ఎంత ముఖ్యమో ఈ వ్యాయామాలు హైలైట్ చేశాయి. అత్యవసర స్పందన బృందాలు, పరికరాలు, రక్షణ వనరుల సన్నద్ధతను అంచనా వేశారు. శాఖల మధ్య మెరుగైన సమన్వయం అవసరమని, వరదల సమయంలో ప్రజల అవగాహన మరియు సహకారం ఎంత ముఖ్యమో స్పష్టం అయింది. మానవ వనరులు, పరికరాలు మరియు లాజిస్టిక్స్‌లో ఉన్న లోపాలను గుర్తించి, మెరుగుదల ప్రణాళికలకు దోహదపడింది. సన్నద్ధత కొనసాగించడానికి క్రమం తప్పని శిక్షణలు మరియు మాక్ డ్రిల్లుల అవసరాన్ని పునరుద్ఘాటించింది. వాస్తవ వరద పరిస్థితులను ఎదుర్కొనేందుకు స్పందన బృందాలు మరియు సంబంధిత వర్గాల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. పారిశ్రామిక ప్రమాదాల మాక్ ఎక్సర్‌సైజ్‌ల నుంచి కూడా అనేక పాఠాలు నేర్చుకున్నారు. ముఖ్యంగా అగ్నిప్రమాదాలు మరియు రసాయన ఘటనల సమయంలో సమీప పరిశ్రమల మధ్య పరస్పర సహాయం అవసరం, మానవ వనరులు, పరికరాలు మరియు నైపుణ్యాలను పంచుకోవడం ద్వారా స్పందన సమయాన్ని, నష్టాలను తగ్గించవచ్చని గుర్తించారు. అగ్నిమాపక శాఖ, పోలీస్ మరియు వైద్య సేవల వంటి బాహ్య ఏజెన్సీలతో మెరుగైన సమన్వయం అవసరమని హైలైట్ చేశారు. శిక్షణ, మానవ వనరులు మరియు అత్యవసర వనరుల్లో ఉన్న లోపాలను గుర్తించారు. మాక్ ఎక్సర్‌సైజ్‌లు తెలంగాణ అగ్నిమాపక, విపత్తు స్పందన, అత్యవసర మరియు పౌర రక్షణ శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మన్ పర్యవేక్షణలో, లీడ్ కన్‌స్టలెంట్ మేజర్ జనరల్ సుధీర్ బహల్ మార్గదర్శకత్వంలో, వివిధ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ శాఖలు, జిల్లా కలెక్టర్లు, అన్ని లైన్ డిపార్ట్‌మెంట్లు, వాలంటీర్లు ,ఇతర ఏజెన్సీలు పాల్గొన్నాయి.

# సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం




**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఆర్కే-1 ఏ గని సమీపంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జనవరి 28 నుండి 31 వరకు మూడు రోజుల పాటు జరుగనున్న జాతర ఏర్పాట్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జి.ఎం ఎన్. రాధాకృష్ణ అధికారులను ఆదేశించారు. 2024 సంవత్సరం జాతరలో టెండర్లు పొంది సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన వేలం పాట డబ్బుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టూ జి.ఎం జి.ఎల్ ప్రసాద్, డీ.జీ.ఎం పర్సనల్ అశోక్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జ, సీనియర్ పర్సనల్ అధికారి శంకర్ పాల్గొన్నారు.

# కొవ్వూరు రైల్వే స్టేషన్ కు పూర్వ వైభవం

## - కొవ్వూరు రైల్వే స్టేషన్ లో ఆగనున్న రెండు ఎక్స్ప్రెస్ ట్రైన్ లు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు అమృత్ భారత్ పథకంలో కొవ్వూరు రైల్వే స్టేషన్ అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధ మయ్యాయని, పుష్కరాల సమయానికి కొవ్వూరు రైల్వే స్టేషన్ అభివృద్ధి పూర్తవుందని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. కరోనాకు ముందు కొవ్వూరు రైల్వే స్టేషన్లో రద్దైన రెండు ట్రైన్ ల హాల్ట్ లను ఎంపీ పురంధరేశ్వరి, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు లు మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూఇప్పటికే 17 కోట్ల రూపాయలతో ప్లాట్ ఫార్మ్ అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యాయన్నారు.కరోనా సమయంలో నిలిపివేసిన ఎక్స్ ప్రెస్ ట్రైన్ లను దశల వారీగా తిరిగి కొవ్వూరులో హాల్ట్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే ముప్పిడి మాట్లాడుతూ రైళ్ల హాల్ట్ లను ఎంపీ పురంధరేశ్వరి సహకారంతో సాధించడం జరిగింది అన్నారు. ఇప్పటికే నాలుగు రైళ్లను నిలుపుదల చేస్తామని రైల్వే అధికారులు ప్రకటించారని అన్నారు. కొవ్వూరు రైల్వే స్టేషన్ ను నాలుగు నియోజకవర్గాల ప్రజలు వినియో గించుకుంటున్నారన్నారు. ఐదేళ్లు గా కరోనా ముందు ఆగిన రైళ్లుకూటమి ప్రభుత్వం చొరవ తీసుకోవడంతో మంగళ వారం నుంచి తిరుమల, మచిలీపట్నం ఎక్స్ప్రెస్ రైళ్లు కొవ్వూరు రైల్వే స్టేషన్లో ఆగడంపట్ల పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. ఐదేళ్లుగా కొవ్వూరు రైల్వే స్టేషన్ పరిరక్షణ పేరుతో పట్టణవాసులు రైళ్ల నిలుపుదల కోసం పోరాటం. చేస్తున్నారు..ఈ నేపథ్యంలో వారు కోర్టును సైతం ఆశ్రయించారు. బుధ వారం తుది తీర్పు రానున్న సమయంలో రైల్వే అధికారులు మంగళవారం నుంచి రెండు రైళ్లు నిలుపుదలకు ఆదేశాలు చేసా రు. రానున్న రోజుల్లో మిగిలిన రైళ్ళను నిలుపుదలకు ప్రభుత్వం చొరవ తీసుకోవా లని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా కొవ్వూరు రైల్వే స్టేషన్ లో పండగ వాతావరణం నెలకొంది. తొలి సారిగా స్టేషన్లో ఆగిన విశాఖపట్నం ... కడప తిరుమల ఎక్స్ ప్రెస్ కు ప్రజలు హారతులిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ భావన రత్నకుమారి, ఎంపీపీ కాకర్లనారాయుడు, ఏ ఎంసీ ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు బొడ్డు వెంకట రమణ చౌదరి, బిజెపి జిల్లా అధ్యక్షుడు పీక్కి నాగేంద్ర, నాయకులు కంటమణి రామకృష్ణ, సూరపనేని చిన్ని, రైల్వే అధికారులు, నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆగి ఉన్న లారీని ఢీకొన్న మరో లారీ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గజ్జరం గ్రామాల మధ్య తుపాకుల గూడెం నుంచి వస్తున్న బీర్ లారీ పాడైపోయి బ్రేక్ డౌన్ ఐ ఆగిపోగా ఆ వెనుక గా వస్తున్న ధాన్యం లారీ ఆగి ఉన్న బీర్ లారీని వెనుక నుండి ఢీ కొంది. ఈ సంఘటన లో లారీ ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది. లారీ డ్రైవర్ కు బలమైన గాయాలు అయ్యాయి. 108 వాహనం లో వైద్యం కోసం తరలించారు. సమాచారం తెలుసుకున్న తాళ్లపూడి పోలీస్ లు సంఘటన ప్రదేశాన్ని సందర్శించారు. ఆస్పత్రి నుంచి సమాచారం వచ్చిన తరువాత కేసు నమోదు చేయనున్నారు.



# కృత్రిమ అవయువాలకు 39 మంది దివ్యాంగుల గుర్తింపు

**తాళ్లరేవు, డిశంబరు 23**
**నీలగిరి వార్తా**

మండల పరిధిలో అర్హులైన దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, పరికరాలు అందవ్వడానికి నమోదు కార్యక్రమం మంగళ వారం మండల పరిషత్ ఆవరణలో నిర్వహించారు. కాకినాడ ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ, జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సంయుక్తంగా కృత్రిమ అవయవాలు, పరికరాలు అందజేయడానికి ఈ కార్యక్రమం నిర్వహించారు. 39 మంది దివ్యాంగులు పాల్గొని నమోదు చేసుకున్నారు. కృత్రిమ అవయవాలు అవసరమైన వారిని టెక్నీషియన్ ఎం. వెంకట్రావు, పి ఎన్ ఒ స్మృతి పరీజాలు గుర్తించి కొలతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కృత్రిమ కాళ్లు(మోకాళ్ల కిందికి) 6, మోకాళ్ల పై నుంచి కిందికి కాలు 1, చెవిటి మిషన్లు 11, కాలు సపోర్ట్ పరికరం 1, కర్ర(ఎల్ బో) 1, మూడు చక్రాల సైకిల్స్ 12, రెండు చక్రాల కుర్చీలు 5, అంధులకు కర్రలు 2, అవసరమని గుర్తించినట్లు ఉమామనో వికాస కేంద్రం తాళ్లరేవు ప్రతినిధి ఎంజి గోపాల్ తెలిపారు. కృత్రిమ అవయవాలు కొలతల ప్రకారం కాకినాడ వర్క్ షాప్ లో తయారుచేసి సిద్ధం చేస్తారని, మిగిలిన పరికరాలు దాతల సహకారంతో సిద్ధం చేసి త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మణరావు, డిప్యూటీ ఎంపీడీవో వి జె వి రమణ, ఎంపీడీవో కార్యాలయ పర్యవేక్షకులు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు, ఉమా ఎడ్యుకేషనల్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్పి రెడ్డి, స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయురాలు వి స్వాతి, స్పెషల్ ఎడ్యుకేషన్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# దివంగత ప్రధానులకు నివాళులు

**కొవ్వూరు నీలగిరి వార్తప్రతినిధి**

తాళ్లపూడి పైడిమెట్ట, డిసెంబర్ 23 : మండల పరిషత్ బేసిక్ ప్రాథమిక పాఠశాల పైడిమెట్ట నందు మంగళవారం దివంగత మాజీ ప్రధానమంత్రులకు నివాళులు అర్పించినట్లు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు చరణ్ సింగ్, పి వి నరసింహారావు చిత్రపటాల వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.ప్రధానోపాధ్యాయుడు దుర్గారావు చరణ్ సింగ్ , పివి నరసింహారావుల గురించి విద్యార్థులకు వివరించారు. డిసెంబర్ 23న చరణ్ సింగ్ జయంతి మరియు పివి నరసింహారావు వర్ధంతి అని చెప్పారు. ఇద్దరూ ప్రధాన మంత్రులుగా చేసిన కాలంలో దేశానికి ఎనలేని సేవలు అందించారన్నారు. చరణ్ సింగ్ మన దేశానికి 5వ ప్రధానమంత్రి అనీ, ఈయన రైతుల విజేత అనే పేరు పొందాడని, భారత రత్న బిరుదు పొందాడని, పివి నరసింహారావు బహుభాషా కోవిదుడని, తెలుగువాడని భారతదేశ 9వ ప్రధానమంత్రి అని చెప్పారు.ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయుడు ధర్మాన రాము, విద్యార్థులు ఉన్నారు.



# పునర్విభజనకు కోరంగి వ్యతిరేకం - పటవల అనుకూలం

**తాళ్లరేవు, డిశంబరు 23**
**నీలగిరి వార్తా**

మండలంలో పంచాయితీల పునర్విభజనకు కసరత్తు ముగిసింది. విభజనకు కోరంగి వ్యతిరేకంగానూ పటవల అనుకూలంగానూ తీర్మానాలు చేశారు. సర్పంచ్ పెయ్యల మంగేష్ అధ్యక్షతన మంగళ వారం జరిగిన కోరంగి పంచాయతీ సమావేశంలో పాత పద్ధతిలోనే పంచాయతీ కొనసాగాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. దీంతో అప్పటివరకు నాయకులు విభజనకు చేసిన వివిధ ప్రతిపాదనలను తోసిపుచ్చినట్లు అయింది. విభజన కోరుకునే నాయకులు ఆ దిశగా పంచాయితీ సమావేశంలో తమ సభ్యులతో వ్యవహారం నడిపించకపోవడంతో సభ్యులంతా పంచాయతీ ఐక్యంగా ఉండాలని చేతులెత్తడంతో విభజన కథ ముగిసింది. ఇక పటవల పంచాయతీ సర్పంచ్ పినపోతు చిన కామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పంచాయతీని రెండుగా విభజించాలని సర్పంచ్ తో సహా హాజరైన 11 మంది సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అయితే విభజించాల్సిన పంచాయతీలలో ఉండాల్సిన గ్రామాలు పట్ల భిన్నభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఎంపీటీసీ సభ్యులు పరిధిలో ఉన్న ప్రాంతాలంతా ఒక పంచాయతీగా ఉండాలని 8 మంది అభిప్రాయపడగా, ముగ్గురు మాత్రం పటవల కేంద్రంగా ఏర్పడే పంచాయతీలో శాంతమూల ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. సభ్యుల అభిప్రాయం ప్రకారం చేసిన తీర్మానాలను ఉన్నత అధికారులకు తెలియజేస్తామని కార్యదర్శి రామరాజు తెలిపారు.



# శ్రీ సాయి బాలాజీ స్కూల్లో ప్రేమ, శాంతి సందేశాలతో సెమీ క్రిస్టమస్ వేడుకలు

**మార్కాపురం డిసెంబర్ 23 నీలగిరి వార్తా ప్రతినిది**

శ్రీ సాయి బాలాజీ స్కూల్లో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్కూల్ డైరెక్టర్ ప్రకాష్ రావు అధ్యక్షత వహించి మాట్లాడారు. సెమీ క్రిస్టమస్ వేడుకలో భాగంగా విద్యార్థులు శాంతా క్లాస్ వేషధారణలో మరియు దేవదూతల వేషధారణలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారి వినూత్న ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమమునకు రెవ. పాస్టర్.పి. ఆంద్రూస్ మరియు గుర్రం శేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. రెవ ఫాస్టర్ పి ఆంద్రూస్ మాట్లాడుతూ మేరీ క్రిస్మస్ పిల్లల జీవితాలలో మరియు వారి విద్యలో మంచి మార్పులు తీసుకొస్తుందని తెలిపారు. విద్యార్థులుప్రేమ, సేవభావం, క్రమ శిక్షణ అలవర్చుకోవాలని సూచిస్తూ, ఉత్తమ విద్యను అందిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పి ప్రకాష్ రావు మరియు ప్రిన్సిపల్ సయ్యద్ మస్తాన్ వలి ఉపాధ్యాయులు సమిష్టిగా విజయవంతం చేయగా, కార్యక్రమం ఆనందోత్సవాలు, శుభాకాంక్షల మధ్య ఘనంగా ముగిసింది.






# గ్రామ ఉద్యానవన కార్యక్రమంలో - సర్పంచ్. సతీష్ రావు

**ద్రాక్షారామం, డిసెంబర్ 23**
**నీలగిరి వార్తా**

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్,రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చ కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన గ్రామ ఉద్యానవన సహాయ కారిణి నిర్వహణలో డిసెంబర్ 23న జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక రైతులు,కౌలు రైతుల అభినందన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతుల సేవను, కృషిని గుర్తించే ప్రత్యేక దినంగా, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జన్మ దినాన్ని,జాతీయ రైతు దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని, మన దేశం వ్యవసాయాధారిత దేశమని 50 శాతం పైగా జనాభా దీనిపై ఆధారపడుతున్నారని, భారత దేశ జి.డి.పి.వ్యవసాయం 15 శాతం నుండి 18శాతం సహకరిస్తుం దని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల స్వయం సమృద్ధి పై దృష్టి సారించి వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి వ్యవసాయ అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అనేక రైతుల సంక్షేమ కార్యక్రమాలు అభినందనీయమని సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు కొనియాడుతూ,అందరూ కలసి వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా విచ్చేసిన గ్రామ పెద్దలు రైతులు చింతపల్లి వీరభద్రరావు,చోడిశెట్టి వీరభద్రరావు,కౌలు రైతు రమణ తదితరులను సర్పంచ్ ఘనంగా సత్కరించి వారికి అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు,గ్రామస్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహిళా క్రికెటర్ల మ్యాచ్ ఫీజులు భారీగా పెంపు




దేశవాళీ క్రికెట్‌లో మహిళా క్రికెటర్లకు బీసీసీఐ గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా క్రికెటర్లు, మ్యాచ్ అధికారుల ఫీజులను రెట్టింపుకన్నా ఎక్కువగా పెంచింది. దీంతో క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకున్న అమ్మాయిల ఆర్థిక భద్రత మరింత బలపడనుంది. ఇటీవల భారత్ తొలిసారిగా మహిళల వన్డే ప్రపంచకప్‌ను గెలుచుకోవడం చారిత్రక ఘట్టంగా నిలిచిన నేపథ్యంలో కీలక నిర్ణయాన్ని బీసీసీఐ తీసుకుంది. ఈ పెంపుదలను బోర్డు అపెక్స్ కౌన్సిల్ అధికారికంగా ఆమోదం తెలిపింది. సవరించిన చెల్లింపు విధానం ప్రకారం మహిళల దేశవాళీ టోర్నీల్లో పాల్గొనే ఆటగాళ్లకు భారీగా ఫీజులు పెరిగాయి. సీనియర్ మహిళల దేశవాళీ వన్డే టోర్నమెంట్‌తో పాటు బహుళ రోజుల టోర్నీల్లో తుది జట్టులో చోటు దక్కించుకున్న ప్లేయర్లకు రోజుకు రూ.50 వేల మ్యాచ్ ఫీజు చెల్లించనున్నారు. ఇప్పటివరకు ఈ ఫీజు కేవలం రూ.20 వేలు మాత్రమే ఉండేది. ఇక రిజర్వ్ ఆటగాళ్లకు రోజుకు రూ.25 వేలు అందించనున్నారు. అంటే గతంతో పోలిస్తే రెట్టింపుకు పైగా పెరుగుదల నమోదైంది. అలాగే జాతీయ స్థాయి మహిళల టీ20 టోర్నీల్లోనూ ఫీజులు గణనీయంగా పెరిగాయి. ఈ టోర్నీల్లో తుది జట్టులో ఉన్న ఆటగాళ్లకు రోజుకు రూ.25 వేలు చెల్లిస్తారు. రిజర్వ్‌లకు రోజుకు రూ.12,500 ఇవ్వనున్నారు. ఈ విధంగా అన్ని ఫార్మాట్లలో ఆడే అగ్రశ్రేణి మహిళా క్రికెటర్లు ఒక సీజన్‌లో రూ.12 లక్షల నుంచి రూ.14 లక్షల వరకు సంపాదించే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఇది మహిళా క్రికెటర్లకు పెద్ద ఊరటగా మారనుంది.యువ క్రికెటర్లను కూడా బీసీసీఐ మర్చిపోలేదు. అండర్-23, అండర్-19 విభాగాల్లో ఆడే మహిళా క్రికెటర్లకు కూడా మ్యాచ్ ఫీజులు పెంచింది. ఈ విభాగాల్లో తుది జట్టులో ఉన్న ఆటగాళ్లకు రోజుకు రూ.25 వేలు చెల్లించనున్నారు. రిజర్వ్ ఆటగాళ్లకు రోజుకు రూ.12,500 అందిస్తారు. చిన్న వయసులోనే క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకుంటున్న అమ్మాయిలకు ఇది మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.మరోవైపు దేశవాళీ క్రికెట్‌లో కీలక పాత్ర పోషించే మ్యాచ్ అధికారుల ఆదాయాన్ని కూడా బీసీసీఐ పెంచింది. అంపైర్లు, రిఫరీలకు రోజుకు రూ.40 వేల మ్యాచ్ ఫీజు చెల్లించనున్నారు. ఇక నాకౌట్ మ్యాచ్‌లకు అయితే మ్యాచ్ ప్రాధాన్యతను బట్టి రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు ఫీజు ఉంటుంది. దీని ప్రకారం ఒక అంపైర్ రంజీ ట్రోఫీ లీగ్ మ్యాచ్‌కు సుమారు రూ.1.60 లక్షలు సంపాదిస్తారు. అదే నాకౌట్ మ్యాచ్‌లకు అయితే రూ.2.5 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ఆర్జించే అవకాశం ఉంటుంది.మొత్తంగా చూస్తే మహిళల క్రికెట్‌కు బీసీసీఐ పెద్ద పీట వేస్తున్నట్లు ఈ నిర్ణయం స్పష్టంగా చెబుతోంది. మ్యాచ్ ఫీజుల పెంపుతో మహిళా క్రికెటర్లకు ఆర్థిక భరోసా పెరగడమే కాకుండా, దేశవాళీ స్థాయిలో మరిన్ని యువతులు క్రికెట్ వైపు ఆకర్షితులయ్యే అవకాశముందని విశ్లేషకులు చెబుతున్నారు. మహిళల ప్రపంచకప్ విజయం తర్వాత తీసుకున్న ఈ నిర్ణయం, భారత మహిళల క్రికెట్ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.




# చరిత్ర సృష్టించిన దీప్తి శర్మ

మంగళవారం విడుదలైన ఐసీసీ మహిళల టీ20ఐ ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ ఆల్ రౌండర్ దీప్తి శర్మ నంబర్ వన్ బౌలర్‌గా నిలిచింది. ఇదిలా ఉండగా, బ్యాట్స్‌మెన్ వన్డే ర్యాంకింగ్స్‌లో స్మృతి మంధాన నంబర్ వన్ స్థానాన్ని కోల్పోయింది.దీప్తి శర్మ తొలిసారిగా టీ20ఐ అంతర్జాతీయ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ బౌలర్‌గా నిలిచింది. విశాఖపట్నంలో శ్రీలంకతో జరిగిన టీ20ఐ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో 4 ఓవర్లలో కేవలం 20 పరుగులు మాత్రమే ఇచ్చి 1 వికెట్ తీసిన దీప్తి, ఆస్ట్రేలియాకు చెందిన అన్నాబెల్ సదర్లాండ్‌ను అధిగమించి టాప్ బౌలర్‌గా నిలిచింది. ఇదిలా ఉండగా, దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్డ్ట్ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో తిరిగి అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఐర్లాండ్‌తో జరిగిన స్వదేశీ వన్డే సిరీస్‌లో చివరి రెండు మ్యాచ్‌లలో సెంచరీలు చేసిన వోల్వార్ట్‌కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు కూడా లభించింది.ఈ ప్రదర్శనతో, వోల్వార్డ్ తన కెరీర్‌లో అత్యుత్తమ రేటింగ్‌ను సాధించింది. స్మృతి మంధానను అధిగమించి నంబర్ 1 స్థానాన్ని ఆక్రమించింది. నిజానికి, లారా వోల్వార్డ్ ఇంతకు ముందు కూడా ఈ స్థానాన్ని ఆక్రమించింది.అంతేకాకుండా, శ్రీలంకపై అజేయ అర్ధ సెంచరీ సాధించిన జెమిమా రోడ్రిగ్స్, టీ20 బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో ఐదు స్థానాలు ఎగబాకి టాప్ 10కి చేరుకుంది, తొమ్మిదవ స్థానానికి చేరుకుంది. ఆమెతో పాటు స్మృతి మంధాన మూడవ స్థానంలో, షఫాలి వర్మ పదవ స్థానంలో ఉన్నారు. అదే సమయంలో, బౌలింగ్‌లో, అరుంధతి రెడ్డి కూడా ఐదు స్థానాలు ఎగబాకి 36వ స్థానానికి చేరుకుంది.







# అనారోగ్యంతో దీప్తి శర్మ దూరమైందిభారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్

ఐదు టీ20 సిరీస్‌లో భాగంగా శ్రీలంకతో వైజాగ్ వేదికగా జరుగుతున్న రెండో టీ20లో టీమిండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ తెలిపింది. అనారోగ్యంతో ఈ మ్యాచ్‌కు ఆల్‌రౌండర్ దీప్తి శర్మ  దూరమైందని హర్మన్ పేర్కొంది.'టాస్ గెలవడం నాకు అస్సలు అలవాటు లేని పని. అయితే టాస్ గెలవకపోవడానికి కూడా నేను ఆస్వాదిస్తున్నాను. ఎందుకంటే టాస్ నా చేతుల్లో లేని పని. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచినందుకు సంతోషంగా ఉంది. మేందు ముందుగా బౌలింగ్ చేస్తాం. అనారోగ్యంతో దీప్తి ఈ మ్యాచ్ ఆడటం లేదు. ఆమె స్థానంలో స్నేహ్ రాణా జట్టులోకి వచ్చింది. ఈ వికెట్ చూడటానికి చాలా బాగుంది.గత మ్యాచ్ సందర్భంగా పిచ్‌లో ఎలాంటి మార్పు కనిపించలేదు. మేం మా ప్రణాళికలకు తగ్గట్లు ఆడాలనుకుంటున్నాం. గత మ్యాచ్ తరహాలోనే ఈ రోజు కూడా అదే జోరును కొనసాగించే ప్రయత్నం చేస్తాం.'అని హర్మన్‌ప్రీత్ కౌర్ చెప్పుకొచ్చింది.టాస్ ఓడినా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని శ్రీలంక కెప్టెన్ చమరి ఆటపట్టు తెలిపింది. 'మేం సేమ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగుతున్నాం. తొలి మ్యాచ్‌లో ఓడినా నా జట్టుపై నాకు నమ్మకం ఉంది. మేం కొందరు యువ ఆటగాళ్లకు అండగా నిలిచాం. వారికి మరిన్ని అవకాశాలు ఇవ్వాలనుకుంటున్నాం. మిడిల్ ఓవర్లలో పాజిటివ్ క్రికెట్ ఆడటమే మాకు కీలకం. గత మ్యాచ్‌లో మేం వికెట్ల వెనుకవైపు బిహైండ్ స్క్వేర్ దిశగా కొన్ని షాట్లు ఆడాం.ఈ రోజు స్ట్రైయిట్‌గా ఆడాలనుకుంటున్నాం. లాంగాన్, లాంగాఫ్‌పై ఎక్కువ దృష్టి సారించి, మా బలానికి తగ్గట్లు భాగస్వామ్యాలను నమోదు చేయాలనుకుంటున్నాం. మా బ్యాటర్లు ఈ రోజు రాణిస్తారని ఆశిస్తున్నా.'అపి ఆటపట్టు పేర్కొంది. ఐదు టీ20ల సిరీస్‌లో వైజాగ్ వేదికగానే జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ గెలిచి 1-0తో ఆధిక్యంలో నిలిచింది.

# విజయ్ హజారే ట్రోఫీలో కోహ్లీ, రోహిత్..

ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీకి రంగం సిద్ధమైంది. బుధవారం నుంచి ఈ టోర్నీకి తెరలేవనుంది. 15 ఏళ్ల సుదీర్ఘ సమయం తర్వాత భారత క్రికెట్ దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఈ టోర్నీ బరిలోకి దిగుతున్నారు. న్యూఢిల్లీ తరపున విరాట్ కోహ్లీ, ముంబై తరపున రోహిత్ ఆడనున్నారు. ఇప్పటికే ఈ ఇద్దరు ఆటగాళ్లు ఆయా జట్లతో కలిసి సన్నాహకాలు మొదలుపెట్టారు. ఈ ఇద్దరూ తమ జట్ల తరపున తొలి రెండు మ్యాచ్‌లు ఆడనున్నారు. కోహ్లీ, రోహిత్ శర్మతో పాటు రిషభ్ పంత్ (ఢిల్లీ కెప్టెన్), శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, అర్ష్‌దీప్ సింగ్ (పంజాబ్), మహమ్మద్ షమీ (బెంగాల్), హార్దిక్ పాండ్యా (బరోడా) వంటి స్టార్ ఆటగాళ్లు కూడా తమ రాష్ట్ర జట్ల తరపున బరిలోకి దిగుతున్నారు. అంతర్జాతీయ మ్యాచ్‌లు లేని సమయంలో సెంట్రల్ కాంట్రాక్ట్ ఉన్న ఆటగాళ్లు తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ తెచ్చిన కొత్త నిబంధన కారణంగా భారత ఆటగాళ్లు బరిలోకి దిగుతున్నారు. దాంతో ఈ టోర్నీకి క్రేజ్ నెలకొంది. డిసెంబర్ 24 నుంచి జనవరి 18 వరకు ఈ టోర్నీ జరగనుంది. జనవరి 12 నుంచి నాకౌట్ మ్యాచ్‌లు జరగనుండగా.. జనవరి 18న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. మొత్తం 38 జట్లు బరిలోకి దిగుతున్నాయి.బెంగళూరు వేదికగా ఆంధ్ర జట్టుతో ఢిల్లీ తొలి మ్యాచ్ ఆడనుంది. ఆంధ్ర జట్టుకు ఆల్‌రౌండర్‌గా నితీష్ కుమార్ రెడ్డి కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అయితే ఈ మ్యాచ్‌కు ప్రేక్షకుల అనుమతి లేదు. ఐపీఎల్ 2025 సీజన్ విజయానంతరం చిన్నస్వామి స్టేడియం బయట జరిగిన తొక్కిసలాట నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. కనీసం 2000 నుంచి 3000 మంది అభిమానులను అయినా లోపలికి అనుమతించాలని కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ కోరగా.. రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించింది. క్రిస్మస్ సెలవుల నేపథ్యంలో అభిమానులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో భద్రతా కారణాల రీత్యా అనుమతి నిరాకరించారు. ఈ మ్యాచ్ వేదికను కూడా చిన్నస్వామి నుంచి బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు తరలించారు.విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్‌లు స్టార్ స్పోర్ట్స్‌తో పాటు జియో హాట్ స్టార్ వేదికగా ప్రసారం కానున్నాయి. లీగ్ దశలో అన్ని మ్యాచ్‌లకు ప్రత్యక్ష ప్రసారం లేదు. కేవలం అహ్మదాబాద్, రాజ్‌కోట్ వేదికగా జరిగే మ్యాచ్‌లు మాత్రమే ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. దాంతో కోహ్లీ, రోహిత్ మ్యాచ్‌లను చూసే అవకాశం అభిమానులకు లేకుండా పోయింది. 38 జట్లు ఉండటం.. ఒకే రోజు 19 మ్యాచ్‌లు ఒకే సమయంలో ప్రారంభం కానుండటంతో బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. నాకౌట్ మ్యాచ్‌లు ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి.









# శివాజీ వ్యాఖ్యల రచ్చ

## దులిపేసిన సింగర్ చిన్మయి,మా బాడీ..మా ఇష్టం అన్న అనసూయ, శివాజీ తరపునే నేను క్షమాపణలు చెబుతున్నా: మనోజ్

నటుడు శివాజీ వ్యాఖ్యలపై సింగర్ చిన్మయి సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించారు. హీరోయిన్లు చీరలు కట్టుకోవాలని, లేదంటే వారి 'సామాన్లు' కనిపిస్తాయని శివాజీ అనడాన్ని చిన్మయి తప్పుబట్టింది. ముఖ్యంగా 'దరిద్రపు ము?' వంటి బూతు పదాలను ప్రొఫెషనల్ వేదికలపై వాడటం ఏంటని శివాజీని ప్రశ్నించింది. సామాన్లు వంటి పదాలను కేవలం 'ఇన్సెల్స్' (స్త్రీ ద్వేషులు) మాత్రమే వాడుతుంటారని ఆమె విమర్శించింది. అంతేగాకుండా హీరోయిన్లు భారతీయ సంప్రదాయం పాటించాలని చెప్పిన శివాజీ.. తాను మాత్రం జీన్స్, హూడీలు ధరిస్తారు. సంప్రదాయం గురించి అంతగా మాట్లాడేటప్పుడు ఆయన కేవలం ధోతీలు మాత్రమే కట్టుకోవాలి కదా? నుదుట బొట్టు పెట్టుకోవాలి, వివాహం అయినట్లు గుర్తుగా కంకణాలు, మెట్టెలు ధరించాలి కదా? అంటూ చిన్మయి ప్రశ్నించింది. ఒక సినిమాలో విలన్‌గా నటించిన శివాజీ.. బయట ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా స్త్రీలను ద్వేషించే వ్యక్తులకు హీరోగా మారుతున్నారని ఆమె ఎద్దేవా చేసింది. ఒక బహిరంగ వేదికపై మహిళల పట్ల ఇలాంటి ప్రవర్తన ఉండటం నమ్మశక్యంగా లేదని, అసలు మహిళలను ఇక్కడ ఎలా చూస్తున్నారో అర్థమవుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చిన్మయి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట చర్చకు దారితీశాయి.నటుడు శివాజీ వ్యాఖ్యలపై ఇప్పటికే సింగర్ చిన్మయి స్పందించగా.. తాజాగా యాంకర్, నటి అనసూయ కూడా శివాజీకి గట్టి కౌంటర్‌ను ఇచ్చింది. అనసూయ ఎక్స్ వేదికగా పోస్ట్ పెడుతూ.. ఇది మా బాడీ.. మీది కాదు. మాకు నచ్చినట్లు మేం ఉంటాం అంటూ శివాజీకి కౌంటర్ ఇచ్చారు. మహిళలకు తమకు నచ్చిన దుస్తులు వేసుకునే స్వేచ్ఛ ఉందని, వారి వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోవడం తప్పని శివాజీ వ్యాఖ్యలను పలువురు తప్పుపట్టారు. ఈ వ్యాఖ్యలను తప్పుబడుతూ ఇప్పటికే సింగర్ చిన్మయి, అనసూయ శివాజీని విమర్శించగా.. తాజాగా మంచు మనోజ్ కూడా శివాజీ పేరు ఎత్తకుండానే ఆయనకు గట్టి కౌంటర్ ఇచ్చారు. మహిళలను కించపరిచేలా మాట్లాడటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని మనోజ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఒక లేఖ విడుదల చేశాడు. మహిళల దుస్తుల విషయంలో నీతులు చెప్పడం, వారిపై నైతిక బాధ్యత లేదు అని ఆరోపించడం అనేది చాలా పాత కాలపు ఆలోచన.



## ఎఐతో పెళ్లి వీడియో అభిమానులను ఆట పట్టించిన జగపతిబాబు

టాలీవుడ్‌లో శోభన్ బాబు తర్వాత అంతటి ఫ్యామిలీ హీరో ఇమేజ్ సంపాదించుకున్న నటుడు జగపతి బాబు. వరుస సూపర్ హిట్ చిత్రాలతో మహిళా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న ఆయన, సెకండ్ ఇన్నింగ్స్‌లో విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఊహించని స్థాయిలో సత్తా చాటుతున్నారు. అలాంటి సీనియర్ హీరో తాజాగా తన ఇంట్లో ఒక పెద్ద శుభకార్యం జరిగిందంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తన రెండో కూతురి పెళ్లి జరిగిపోయిందంటూ జగపతి బాబు షేర్ చేసిన వీడియో నెట్టింట వేగంగా వైరల్ అయింది. సాధారణంగా సెలబ్రిటీల ఇంట్లో పెళ్లి అంటే భారీ ఏర్పాట్లు, ఆర్భాటం ఉంటాయి. కానీ జగపతి బాబు మాత్రం చాలా సింపుల్‌గా మా రెండో అమ్మాయి పెళ్లయి పోయిందోచ్ అంటూ వీడియోను షేర్ చేయడంతో అభిమానులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. నిజంగానే పెళ్లి జరిగిందా? లేక సరదాగా చేసిన పోస్టా? అన్న సందేహాలు నెటిజన్లలో మొదలయ్యాయి. ఈ సస్పెన్స్‌కు క్లారిటీ వచ్చింది. జగపతి బాబు షేర్ చేసిన వీడియో అసలు నిజమైన పెళ్లి వీడియో కాదు. అది పూర్తిగా ఏఐ టెక్నాలజీతో రూపొందించిన క్రియేటివ్ కంటెంట్ అని తేలింది. టెక్నాలజీ ఎంతగా అభివృద్ధి చెందిందో చూపించడమే కాకుండా, తన అభిమానులను సరదాగా ఆటపట్టించాలన్న ఉద్దేశంతోనే ఈ వీడియోను షేర్ చేసినట్లు తెలుస్తోంది. జగపతి బాబు ఇప్పటికే తన పెద్ద కూతురు పెళ్లిని చాలా నిరాడంబరంగా, విదేశీయుడితో జరిపించిన విషయం తెలిసిందే. అలాగే తన పిల్లల విషయంలో ఆయన ఎంతో స్వేచ్ఛనిచ్చే తండ్రిగా కూడా పేరుంది.

## బెట్టింగ్ యాప్‌ల ప్రచార వ్యవహారం సిఐడి విచారణకు హాజరైన మంచు లక్ష్మి

నిషేధిత బెట్టింగ్ యాప్‌ల ప్రచార వ్యవహారానికి సంబంధించి సినీ నటి మంచు లక్ష్మి మంగళవారం హైదరాబాద్‌లోని సీఐడీ విచారణకు హాజరయ్యారు. లక్డీకపూల్‌లోని సీఐడీ కార్యాలయానికి చేరుకున్న ఆమెను ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు గానూ అందిన పారితోషికం మరియు కమిషన్ల లావాదేవీలపై అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నిస్తున్నారు. గతంలోనే ఇదే కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా ఆమెను విచారించగా, ఇప్పుడు సీఐడీ అధికారులు మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు. కాగా, ఇదే వ్యవహారంలో గతంలో టాలీవుడ్ ప్రముఖ నటులు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్ వంటి వారు కూడా విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. సెలబ్రిటీల ప్రచారం కారణంగా సామాన్యులు ఈ బెట్టింగ్ యాప్‌ల బారిన పడుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో దర్యాప్తు సంస్థలు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.

